



# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక







సంపుటి: 4 సంచిక: 138, పేజీలు - 08

గురువారం, సెప్టెంబర్ 19, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati


## తెలంగాణ పీసీసీ చీఫ్ కీలక నిర్ణయం

- సీఎం, మంత్రులకు కొత్త రూల్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ పీసీసీ అధ్యక్షుడిగా ఇటీవల ఎన్నికైన మహేశ్ కుమార్ గౌడ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్ర మంత్రులకు సంబంధించి వారంతా ఇకపై వారానికి 2 రోజులు గాంధీ భవన్‌కు రావాలని నిర్దేశించారు. దీనికి సంబంధించిన విధి విధానాలను, మంత్రులు రావాల్సిన షెడ్యూల్‌ను కూడా ఖరారు చేస్తూ ప్లాన్ రూపొందించాలని గాంధీ భవన్ సిబ్బందికి మహేశ్ కుమార్ గౌడ్ ఆదేశాలు జారీ చేశారు. టీపీసీసీ అధ్యక్షుడిగా మహేశ్ కుమార్ గౌడ్ ఈ నిర్ణయం వెల్లడించారు. ప్రతి బుధ, శుక్రవారాలలో ఒక్కో మంత్రి గాంధీ భవన్‌కు రావాలని మహేశ్ సూచించారు. వచ్చే శుక్రవారం నుంచి గాంధీ భవన్‌కు

2లో..

# ఒకే దేశం ఒకే ఎన్నికపై కీలక ముందడుగు

- జమిలి ఎన్నికలకు మోదీ సర్కార్ ఆమోదం - త్వరలోనే పార్లమెంటులో బిల్లు
- జమిలీ ఎన్నికలకు అనుకూలంగా కోవింద్ కమిటీ నివేదిక
- రాజ్యాంగ సవరణలు చేయాల్సి ఉంటుందన్న నిపుణులు
- పార్లమెంట్ లో బిల్లు పెట్టిన తర్వాత కీలక పరిణామాలు

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఒకే దేశం ఒకే ఎన్నికకు సంబంధించి కీలక ముందడుగు పడింది. బీజేపీ మేనిఫేస్టోలోని కీలక అంశం, నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఎప్పటి నుంచో కోరుకుంటున్న జమిలి ఎన్నికలకు మార్గం సుగమం అయింది. దేశంలో జమిలి ఎన్నికలు నిర్వహించేందుకు అధ్యయనం చేయాలని కేంద్ర ప్రభుత్వం మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో ఒక కమిటీని నియమించింది. ఈ కమిటీ కొన్ని నెలల పాటు సమగ్రంగా అధ్యయనం చేసి నరేంద్ర మోదీ సర్కార్‌కు గతంలోనే ఒక నివేదికను పంపించింది. తాజాగా ఆ వన్ నేషన్ వన్ ఎలక్షన్‌కు సంబంధించి రామ్ నాథ్ కోవింద్ కమిటీ ఇచ్చిన నివేదికకు ప్రధానమంత్రి

2లో..




## జమిలి ఎన్నికల బిల్లును అడ్డుకుంటాం

- జమిలి ఎన్నికలు సాధ్యం కావు - పార్లమెంటులో వ్యతిరేకిస్తామన్న కాంగ్రెస్



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీఏ సర్కార్ దేశంలో జమిలి ఎన్నికలు నిర్వహించేందుకు ఉవ్విళ్లూరుతుండగా ప్రతిపక్ష కాంగ్రెస్ మాత్రం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. జమిలి ఎన్నికలు సాధ్యం కావని కొట్టిపారేస్తోంది. జమిలి ఎన్నికల నివేదికను కేంద్ర కేబినెట్ ఆమోదించిందని వార్తలు వస్తున్న వేళ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే స్పందించారు. ఈ వన్ నేషన్ వన్ ఎలక్షన్ ప్రతిపాదనను తమ పార్టీ తిరస్కరిస్తోందని చెప్పారు. అంతేకాకుండా ఈ జమిలి ఎన్నికలు నిర్వహించడం అనేది ప్రాక్టికల్‌గా సాధ్యం కాదని తేల్చి చెప్పేశారు. దేశంలో కొన్ని రాష్ట్రాల్లో త్వరలోనే ఎన్నికలు జరగనున్న వేళ బీజేపీ వేస్తున్న ఎన్నికల జిమ్మిక్కుల్లో భాగమే ఈ జమిలి ఎన్నికలు అని ఆయన కొట్టిపారేశారు. దేశంలో ఎప్పుడు, ఎక్కడ ఎన్నికలు వచ్చినా బీజేపీ ఇలాంటి వాటినే తెరపైకి తెస్తుందని మల్లికార్జున ఖర్గే మండిపడ్డారు. ఒకే దేశం ఒకే ఎన్నిక కమిటీ నివేదికపై కేంద్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయంతో తాము విభేదిస్తున్నామని ఖర్గే వెల్లడించారు. ప్రజాస్వామ్యంలో ఒకే దేశం ఒకే ఎన్నిక విధానం పనిచేయదని ఆయన స్పష్టం చేశారు. మన దేశ ప్రజాస్వామ్యం మనుగడ సాగించాలంటే అవసరమైనప్పుడు ఎన్నికలు నిర్వహించాల్సిన అవసరం ఉందని తేల్చి చెప్పారు.ఇక ఒకే దేశం ఒకే ఎన్నికలపై మల్లికార్జున ఖర్గే చేసిన వ్యాఖ్యలపై కేంద్రమంత్రి

2లో..

## రూ.99కే నాణ్యమైన మద్యం

- కేబినెట్ భేటీలో కీలక నిర్ణయం
- నూతన మద్యం విధానంపై నిర్ణయం తీసుకోనున్న మంత్రివర్గం
- ఇసుక సహా కొత్త మైనింగ్ విధానంపై చర్చ
- ప్రధానంగా, వాలంటీర్ల అంశంపై కీలక నిర్ణయం తీసుకునే అవకాశం



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీలో మందుబాబులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. నాణ్యమైన మద్యం బ్రాండ్లు ఉంచాలని సగటు మద్యం ధర రూ.99 నుంచి అందుబాటులో ఉంచాలని రాష్ట్ర కేబినెట్ నిర్ణయించింది. ఈ మేరకు నూతన మద్యం పాలసీకి బుధవారం ఆమోదం తెలిపింది. అక్టోబర్ 1 నుంచి ఈ పాలసీ అమల్లోకి రానుంది. సీఎం చంద్రబాబు అధ్యక్షతన సుదీర్ఘంగా సాగిన భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. భోగాపురం విమానాశ్రయానికి అల్లూరి సీతారామరాజు విమానాశ్రయంగా నామకరణం చేస్తూ మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. అటు, వాలంటీర్ల వ్యవస్థ పునరుద్ధరణపైనా కేబినెట్‌లో చర్చించారు.

2లో..

## బాక్సర్ నిఖత్ జరీన్‌కు డీఎస్పీ ఉద్యోగం

- నియామక పత్రం అందజేసిన రాష్ట్ర డీజీపీ



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** భారత స్టార్ బాక్సర్ నిఖత్ జరీన్‌కు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త అందించింది. నిజామాబాద్ కు చెందిన బాక్సర్ నిఖత్ జరీన్‌కు డీఎస్పీ ఉద్యోగం లభించింది. ఈ మేరకు తెలంగాణ డీజీపీ జితేందర్ చేతుల మీదుగా నిఖత్ జరీన్ డీఎస్పీగా నియామక పత్రం అందుకున్నారు. నిఖత్ జరీన్‌కు మూడేళ్ల పాటు ప్రొబెషనరీ ట్రైనింగ్ ఉంటుంది. కాగా, గత నెల 1న జరిగిన కేబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. సెక్షన్ 4లోని తెలంగాణ రెగ్యులేషన్ ఆఫ్

2లో..

## అడ్డంకులు తొలగిస్తాం, అండగా నిలుస్తాం

- ఎంఎస్‌ఎంఈ నూతన పాలసీ విడుదల చేసిన సీఎం
- ప్రతి ఒక్కరికీ ఉపాధి కల్పించడమే లక్ష్యం
- ప్రజా ప్రభుత్వం నుంచి సంపూర్ణ సహకారం ఉంటుందని స్పష్టం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ప్రతి విద్యార్థికీ ఉపాధి కల్పించే విధంగా రాష్ట్రంలో పరిశ్రమలను ప్రోత్సహిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ శిల్పకళా వేదికలో ఎంఎస్‌ఎంఈ పాలసీ - 2024ని బుధవారం విడుదల చేశారు. ‘చాలామంది విద్యార్థుల్లో డిగ్రీలు ఉన్నా పరిశ్రమలకు తగిన నైపుణ్యం ఉండడం లేదు. విద్యార్థుల్లో స్కిల్ అప్‌గ్రేడేషన్ చేయడానికి కృషి చేస్తున్నాం. నూతన విధానాలు రూపకల్పన చేయకుండా రాష్ట్రం అభివృద్ధి చెందదు. పరిశ్రమలకు గత ప్రభుత్వం ఇచ్చిన సబ్సిడీలను చెల్లిస్తాం. కొవిడ్ వ్యాక్సిన్ తయారీలో కూడా తెలంగాణ ముందుంది. ఐటీ, ఫార్మా అభివృద్ధికి కాంగ్రెస్ ఎంతో కృషి చేసింది. ప్రతి ఏడాది లక్షల మంది ఇంజినీరింగ్ విద్యార్థులు బయటకు వస్తున్నారు. అందరికీ ఉపాధి కల్పించేలా చర్యలు చేపడుతున్నాం.’ అని సీఎం పేర్కొన్నారు.

### - అందుకే నూతన పాలసీ

ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగు పరిచేందుకు ఎంఎస్‌ఎంఈలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని రేవంత్ తెలిపారు. ‘రాష్ట్ర సంపదను పెంపొందించాలనే ఎంఎస్‌ఎంఈ పాలసీ-2024ను ఆవిష్కరించాం. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలను ప్రోత్సహించేందుకు మంత్రి శ్రీధర్ బాబు గొప్ప ఆలోచన చేయడం అభినందనీయం. గత ప్రభుత్వ విధానాలను కొనసాగిస్తూనే కొత్త పాలసీని ముందుకు తీసుకెళ్తాం. రాష్ట్ర ప్రయోజనానికి విఘాతం కలిగించే అంశాలను తొలగించేందుకు మా ప్రభుత్వం వెనక్కు తగ్గదు. రాష్ట్రంలో 65 ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా మార్చాం. టాటా ఇనిస్టిట్యూట్‌తో కలిసి సంయుక్తంగా రూ.2400 కోట్లతో ఆధునీకరిస్తున్నాం. పూర్తి అధ్యయనం తరువాత యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశాం. ఇండస్ట్రీ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యం అందించేలా యువతకు శిక్షణ ఇందులో శిక్షణ ఇవ్వనున్నాం. యూనివర్సిటీ నిర్వహణకు పారిశ్రామికవేత్తల నుంచి రూ.300 కోట్ల నుంచి రూ.500 కోట్లతో కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయబోతున్నాం. రూ.2 లక్షల రైతు రుణమాఫీ చేసి వ్యవసాయం పండగ

2లో..

## 15 రోజుల్లో బీఆర్ఎస్ ఆఫీస్ కూల్చేయండి

- బీఆర్ఎస్‌కు హైకోర్టులో చుక్కెదురు
- అధికారులకు హైకోర్టు ఆదేశం
- 15 రోజుల్లో నేలమట్టం చేయాలని తీర్పు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) బీఆర్ఎస్ పార్టీకి హైకోర్టులో షాక్ తగిలింది. నల్గొండ కార్యాలయాన్ని 15 రోజుల్లో కూల్చివేయాలని న్యాయస్థానం ఆదేశించింది. పార్టీ నాయకులే కార్యాలయాన్ని కూల్చివేయాలని లేదంటే మున్సిపల్ శాఖ అధికారులు కూల్చేశారని హెచ్చరించింది. పార్టీ ఆఫీసును రెగ్యులర్ చేసేలా మున్సిపల్ శాఖకు ఆదేశాలు ఇవ్వాలని బీఆర్ఎస్ నాయకులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆ పిటిషన్‌పై బుధవారం విచారణ

2లో..

## తెలంగాణలో ‘జీరో స్టూడెంట్’ స్కూళ్లే 1864

- ఆందోళన కలిగిస్తున్న విద్యాశాఖ తాజా నివేదిక
- రాష్ట్రంలో మొత్తం 26,287 పాఠశాలలున్నట్లు గుర్తింపు
- అందులో జీరో స్టూడెంట్ స్కూళ్లు 1864 ఉన్నట్లు స్పష్టం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి గ్రామం, ప్రతి తండాకు పాఠశాల ఉండేలా చర్యలు తీసుకుంటామని ఓవైపు సీఎం రేవంత్ రెడ్డి పదే పదే చెప్తుంటే తాజాగా విద్యాశాఖ విడుదల చేసిన నివేదిక విస్తుపోయేలా చేస్తోంది. పారిశుద్ధ్య నిధుల కోసం ప్రభుత్వానికి విద్యాశాఖ సమర్పించిన

2లో..

## దీపావళికి ఉచిత గ్యాస్ ఇస్తాం




2లో..

## కేసీఆర్ చరిత్ర చెరిపేస్తే చెరిగిపోయేది కాదు

- ఎంఎస్‌ఎంఈలపై కాంగ్రెస్ ప్రభుత్వ లెక్కలే నిదర్శనం



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో పదేళ్ల కేసీఆర్ పాలనలో సూక్ష్మ, చిన్న,

2లో..

## వైసీపీకి బాలినేని రాజీనామా

- పవన్ ను కలిసిన తర్వాత జనసేనలో చేరే తేదీని ప్రకటించనున్న బాలినేని
- రాజకీయాల్లో భాష గౌరవంగా ఉండాలని వ్యాఖ్య
- జగన్ నిర్ణయాలు సరిగా లేనప్పుడు వ్యతిరేకించానన్న బాలినేని

2లో..



# జమిలి ఎన్నికల బిల్లును అడ్డుకుంటాం

ఇక ఒకే దేశం ఒకే ఎన్నికలపై మల్లికార్జున ఖర్గే చేసిన వ్యాఖ్యలపై కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ స్పందించారు. ఈ జమిలి ఎన్నికలపై ప్రతిపక్ష పార్టీల్లో అంతర్గత ఒత్తిడి పెరిగిపోయిందని మండిపడ్డారు. రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని ఉన్నత స్థాయి కమిటీ వన్ నేషన్ వన్ ఎలక్షన్‌కు సంబంధించిన చేసిన సంప్రదింపుల ప్రక్రియలో 80 శాతానికి పైగా ప్రజలు సానుకూల దృక్పథంతో ఉన్నట్లు తెలిపారు. మరీ ముఖ్యంగా ఈ ఒకే దేశం ఒకే ఎన్నికపై యువత చాలా ఆశాజనకంగా ఉన్నారని చెప్పారు.

# ఒకే దేశం ఒకే ఎన్నికపై కీలక ముందడుగు

మోదీ నేతృత్వంలోని కేంద్ర కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. ఇక జమిలి ఎన్నికలకు సంబంధించిన బిల్లును కేంద్ర ప్రభుత్వం వచ్చే పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ప్రవేశపెట్టేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. ఇక ప్రస్తుత ఎన్డీఏ సర్కారు హయాంలోనే జమిలి ఎన్నికలు అమలు చేసి తీరుతామని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఇటీవలె తేల్చి చెప్పారు. ఇక గత నెలలో ఎర్రకోట వేదికపై చేసిన స్వాతంత్ర్య దినోత్సవం ప్రసంగంలో ప్రధాని నరేంద్ర మోదీ జమిలి ఎన్నికల నిర్వహణపై మాట్లాడారు. సంవత్సరం పొడవునా దేశంలోని ఏదో ఒక రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతూనే ఉన్నాయని వీటి కారణంగా దేశ పురోగతిపై ప్రభావం పడుతోందని ప్రధాని ఆందోళన వ్యక్తం చేశారు. ఇందుకు జమిలి ఎన్నికలే పరిష్కారమని తేల్చి చెప్పారు. వన్ నేషన్ వన్ ఎలక్షన్ దిశగా అన్ని రాష్ట్రాలు ముందుకు రావాలని ప్రధాని పిలుపునిచ్చారు.దేశంలో జమిలి ఎన్నికలు నిర్వహించడంపై రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని ఉన్నత స్థాయి కమిటీ ఇప్పటికే కీలక ప్రతిపాదనలు చేసింది. వన్ నేషన్ వన్ ఎలక్షన్ సాధ్యమే అని పేర్కొన్న కమిటీ తమ అధ్యయనానికి సంబంధించిన నివేదికను రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు ఇప్పటికే అందజేసింది. ముందుగా లోక్‌సభతోపాటు అన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలని పేర్కొన్న కమిటీ అవి పూర్తయిన 100 రోజుల లోపు స్థానిక సంస్థలకు ఎన్నికలు జరపాలని సిఫార్సు చేసింది. ఒకవేళ ఏదైనా రాష్ట్రంలో హంగ్ ఏర్పడితే అవిశ్వాస తీర్మానాన్ని పెట్టాల్సి ఉంటుందని పేర్కొంది. ఆ తర్వాత మరో 5ఏళ్లకు ఎన్నికలను మళ్లీ నిర్వహించాల్సి ఉంటుందని తెలిపింది. అయితే మొట్టమొదటిసారి నిర్వహించే ఒకే దేశం ఒకే ఎన్నికకు అన్ని రాష్ట్రాల అసెంబ్లీ కాలపరిమితిని లోక్‌సభ కాలపరిమితి నాటికే ముగుస్తుందని కోవింద్ కమిటీ తేల్చి చెప్పింది. కమిటీలో జమిలి ఎన్నికలపై ఏకాభిప్రాయం కుదిరినట్లు పేర్కొంది. ఇక జమిలి ఎన్నికల నిర్వహణ కోసం ముందస్తు ప్రణాళికలు అవసరమని కమిటీ తెలిపింది. ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఎలక్షన్ సామాగ్రి, సిబ్బంది, భద్రతా బలగాలను ప్రభుత్వం ముందుగానే సిద్ధం చేసుకోవాల్సి ఉంటుందని సూచించింది. ఉమ్మడి ఓటర్ల జాబితా, ఆయా రాష్ట్రాల అధికారులతో కలిసి లోక్‌సభ, అసెంబ్లీ, స్థానిక సంస్థల ఎన్నికలకు ఓటర్ ఐడీ కార్డులను రూపొందించాల్సి ఉంటుందని పేర్కొంది. అంతేకాకుండా వన్ నేషన్ వన్ ఎలక్షన్ ద్వారా పారదర్శకత పెరుగుతుందని కోవింద్ కమిటీ అభిప్రాయం వ్యక్తం చేసింది. ఇక జమిలి ఎన్నికల ద్వారా దేశ ప్రజల ఆకాంక్షలు సాకారం అవుతాయని కోవింద్ కమిటీ పేర్కొంది. అంతేకాకుండా దేశంలో పాలనావ్యవస్థ మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపింది. అయితే ఒకే దేశం ఒకే ఎన్నిక నిర్వహణపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీతోపాటు బీజేపీ నేతలు అంతా తరచూ ప్రస్తావిస్తూనే ఉన్నారు. ఇక 2024 లోక్‌సభ ఎన్నికల మేనిఫేస్టోలో కూడా బీజేపీ జమిలి ఎన్నికలను చేర్చడం గమనార్హం.

# రూ.99కే నాణ్యమైన మద్యం

గతేడాది ఆగస్టులోనే వాలంటీర్ల కాల పరిమితి ముగిసిందని ఏడాది క్రితమే వాలంటీర్లను జగన్ తొలగించారని మంత్రులు తెలిపారు. 2023లో వాలంటీర్ల పదవీ కాలం ముగిసినా రెన్యువల్ చేయలేదని చెప్పారు. తప్పుడు విధానాలు, దొంగ పద్ధతుల్లోనే జగన్ పాలన సాగించారని అన్నారు. వాలంటీర్ల పునరుద్ధరణపై మరింత సమాచారం తీసుకోవాలని సీఎం చంద్రబాబు మంత్రులకు సూచించారు. గత ప్రభుత్వంలో సాక్షి పత్రిక కొనుగోళ్ల పేరిట జరిగిన అవకతవకలపై కేబినెట్‌లో చర్చించారు. ప్రభుత్వ ఖజానా నుంచి సాక్షి పత్రిక కొనుగోళ్ల కోసం రెండేళ్లలోనే రూ.205 కోట్లు ఖర్చు చేశారని మంత్రులు తెలిపారు. ఈ క్రమంలో నిబంధనలకు విరుద్ధంగా సాక్షికి జరిపిన చెల్లింపులపై సీఎం చంద్రబాబు విచారణకు ఆదేశించారు. అలాగే, సచివాలయాలు, వాలంటీర్లకు దిన పత్రికల కొనుగోలుకు నెలనెలా ఇచ్చే రూ.200 రద్దు చేస్తూ నిర్ణయించారు.**మరిన్ని నిర్ణయాలు :** సీఎం చంద్రబాబు ప్రకటించిన వరద సాయం ప్యాకేజీకి కేబినెట్ ఆమోదం తెలిపింది. వచ్చే దీపావళి నాటికి మహిళలకు కానుక ఇవ్వాలనే అంశంపైనా భేటీలో చర్చించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించే అంశంపైనా సీఎం మంత్రుల అభిప్రాయాలను తీసుకున్నారు. మహిళలకు ఏడాదికి 3 ఉచిత వంట గ్యాస్ సిలిండర్లను ఇచ్చే పథకంపై కూడా మంత్రులు చర్చించినట్లు తెలుస్తోంది.చట్టసభల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని మంత్రి మండలిలో తీర్మానించారు. దీనిపై మంత్రివర్గం కేంద్రానికి సిఫార్సు చేసింది. పోలవరం డయాఫ్రమ్ వాల్ నిర్మాణం సీడబ్ల్యూసీ సూచనల మేరకు పాత ఏజెన్సీకి ఇవ్వాలని నిర్ణయం. ఒకే ఏజెన్సీకి పనులు కేటాయించడం వల్ల ఏమైనా సమస్యలు వస్తే ఏజెన్సీ బాధ్యత ఉంటుందని మంత్రివర్గం అభిప్రాయపడింది. ప్రజారోగ్యానికి ప్రాధాన్యత ఇస్తూ 'స్టెమీ' పథకం ప్రారంభంఆధార్ తరహాలో విద్యార్థులకు 'అపార్' గుర్తింపు కార్డులు జారీ.హోంశాఖలో రూ.10 కోట్ల కార్పస్ ఫండ్‌తో కొత్త కార్పొరేషన్ ఏర్పాటుకు ఆమోదం.అలాగే, వాలంటీర్లను సచివాలయాల్లోని వివిధ శాఖల్లో కలిపేలా చర్యలు. వర్షాలతో దెబ్బతిన్న రోడ్ల మరమ్మతులకు నిధుల విడుదలకు ఆమోదం. మొత్తం 18 అంశాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది.

# బాక్సర్ నిఖత్ జరీన్‌కు డీఎస్పీ ఉద్యోగం

అపాయింట్‌మెంట్స్‌కు సవరణ చేసి రాష్ట్రానికి చెందిన స్టార్ బాక్సర్ నిఖత్ జరీన్ కు గ్రూప్ 1 స్థాయి ఉద్యోగం ఇవ్వాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వం హోంశాఖను ఆదేశించింది.మహిళా బాక్సర్ నికత్ జరీన్ డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (స్పెషల్ పోలీస్) గా జాయినింగ్ రిపోర్ట్ ను రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందర్ కు అందజేశారు. నిజామాబాద్ కు చెందిన నికత్ జరీన్ బాక్సింగ్ లో అంతర్జాతీయ స్థాయిలో రాణించారు. రెండుసార్లు ప్రపంచ ఛాంపియన్ గా నిలవడంతో పాటు కామన్వెల్త్ గేమ్స్ లో గోల్డ్ మెడల్ ,ఏషియన్ గేమ్స్ లో కాంస్య పతకం సాధించారు. ఇటీవల జరిగిన ప్యారిస్ ఒలంపిక్స్ లో ప్రీకార్టర్స్ కు చేరుకున్నారు. డీఎస్పీగా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయగా డీఎస్పీ గా జాయినింగ్ రిపోర్టు నిఖత్ జరీన్ డీజీపీకి అందజేశారు.

# అడ్డంకులు తొలిగిస్తాం, అండగా నిలుస్తాం

అని నిరూపించాం. ఫ్యూచర్ సిటీలో లైఫ్ సైన్సెస్, గ్రీన్ ఫార్మా ఏర్పాటు చేయబోతున్నాం. ఎంఎస్ఎంఈలు బలపడితేనే రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగవుతాయి. ఎంఎస్ఎంఈలకు మా ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుంది.' అని పేర్కొన్నారు.

**ప్రపంచంతో పోటీ పడేలా** దేశ ఆర్థిక పరిస్థితి దెబ్బతిన్నప్పుడు పీవీ నరసింహారావు చేసిన కృషిని మనం జ్ఞాపకం చేసుకోవాలని ప్రపంచంతో పోటీ పడేలా ఆయన ఆర్థిక విధానాలు తీసుకొచ్చారని సీఎం రేవంత్ తెలిపారు. పీవీ ప్రధాని అయ్యాక సరళీకృత విధానాలు వచ్చాయని అన్నారు. 'విధానాల రూపకల్పనలు లేకుండా రాష్ట్రం అభివృద్ధి చెందదు. యువతలో పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాల పెంపు కోసం కృషి చేస్తున్నాం. యువతకు వ్యవసాయం, పరిశ్రమల్లో పెట్టుబడి పెట్టేందుకు తగిన చేయూతనిస్తాం. వ్యవసాయ రంగంలో యువత ఎదిగేలా ప్రోత్సహిస్తున్నాం. వ్యవసాయం అనేది దండగ కాదు పండగ అనేది మా ప్రభుత్వ నినాదం. రూ.18 వేల కోట్ల నిధులు విడుదల చేసి రైతుల రుణాలు తీర్చాం. తెలంగాణ రాష్ట్రం వడ్డించిన విస్తరాకును తలపిస్తోంది. పరిశ్రమలకు అవసరమైన భూమి, నీరు, ఆర్థిక సాయం అందిస్తాం. మూసీ నది వీక్షణకు పర్యాటకుల సంఖ్య పెరిగేలా అభివృద్ధి చేస్తాం. ప్రభుత్వ పాఠశాలలను ఎంతో మెరుగుపరుస్తున్నాం.' అని సీఎం వివరించారు.

# 15 రోజుల్లో బీఆర్ఎస్ ఆఫీస్ కూల్చేయండి

జరిపిన న్యాయస్థానం ఆఫీస్ నిర్మాణం చేయకముందు ప్రభుత్వం నుంచి అనుమతి తీసుకోవాలి కదా.? అని ప్రశ్నించింది. పార్టీ ఆఫీసు నిర్మించిన తర్వాత ఎలా అనుమతి ఇస్తారని పిటిషనర్‌ను న్యాయమూర్తి ప్రశ్నించారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం 15 రోజుల్లో పార్టీ కార్యాలయాన్ని కూల్చేయాలని ఆదేశాలు జారీ చేసింది.

**ప్రభుత్వం మారటంతో మ్నెదలైన వివాదం..** నల్గొండ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై గతకొన్ని రోజులుగా వివాదం నడుస్తోంది. గత ప్రభుత్వ హయాంలో నిబంధనలకు విరుద్ధంగా రూ. కోట్లు వెచ్చించి పార్టీ ఆఫీసును నిర్మించారని జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆరోపించారు. ప్రభుత్వ స్థలంలో ఎటువంటి అనుమతులు లేకుండా నిర్మించిన పార్టీ కార్యాలయాన్ని కూల్చేయాలని ఆయన పట్టుబడట్టారు. మళ్లీ తామే అధికారంలోకి వస్తామన్న ధీమాతో నిబంధనలు అతిక్రమించి కోట్లు ఖర్చు చేసి బిల్డింగులు కట్టారన్నారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలోనే పార్టీ ఆఫీసుల నిర్మాణంపై కోమటిరెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి రాగానే వాటిని కూల్చేసి ఆ స్థలంలో ప్రభుత్వ ఆఫీసులు నిర్మిస్తామని చెప్పారు.

నాడు చెప్పినట్లుగానే అధికారంలోకి రాగానే కూల్చేవేతలకు ఆదేశాలిచ్చారు. దీంతో బీఆర్ఎస్ శ్రేణులు హైకోర్టును ఆశ్రయించారు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం కోసం ఆగ్రోస్కు చెందిన రెండు ఎకరాల స్థలాన్ని అప్పటి ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. అనంతరం సీసీఎల్ఏ నుంచి కేవలం రూ.3.50 లక్షలకే పార్టీ ఆఫీసుకు ఆ భూములను కట్టబెట్టింది. నల్గొండ-హైదరాబాద్ రోడ్డు పక్కనే, పట్టణం నడిబొడ్డున ఉన్న ఈ స్థలం విలువ వంద కోట్లు ఉంటుందని అంచనా. అయితే బిల్డింగ్‌ను పూర్తిగా నిర్మించినా ప్రారంభానికి మాత్రం నోచుకోలేదు. ప్రారంభం చేయాల్సిన సమయానికే ఎన్నికలు రావటం, ప్రభుత్వం మారటంతో జిల్లా మంత్రి కోమటిరెడ్డి కూల్చివేతలకు ఆదేశాలిచ్చారు. ఈ ఆదేశాలను సవాల్ చేస్తూ బీఆర్ఎస్ హైకోర్టును ఆశ్రయించగా తాజాగా న్యాయస్థానంలో చుక్కెదురైంది. అనుమతి లేకుండా నిర్మించిన పార్టీ ఆఫీసును కూల్చేయాలని న్యాయస్థానం ఆదేశించింది.

# తెలంగాణలో 'జీరో స్టూడెంట్' స్కూళ్లే 1864

నివేదికలో కీలక అంశాలను పేర్కొంది. అయితే తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 26 వేల 287 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నట్టుగా విద్యాశాఖ పేర్కొంది. అయితే వీటిల్లో 100 మంది విద్యార్థులకు పైగా ఉన్న పాఠశాలలు కేవలం 5 వేల 367 మాత్రమే. అంటే 20.41 శాతం మాత్రమే. అంతే కాదండోయ్ ఇక జీరో స్టూడెంట్ అంటే ఒక్క విద్యార్థి కూడా లేని పాఠశాలలు ఏకంగా 1864 ఉన్నట్లు విద్యాశాఖ తాజా నివేదిక స్పష్టం చేసింది. ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్ధ్య బాధ్యతలను 'అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ'లకు రేవంత్ రెడ్డి సర్కార్ అప్పగించిన విషయం తెలిసిందే. అయితే పాఠశాలలోని విద్యార్థుల సంఖ్య ఆధారంగానే ఈ కమిటీకి నిధులు ఇవ్వనున్నట్టు ముందుగానే సర్కారు నిబంధన పెట్టింది. ఈ నిధులను జిల్లా మినరల్ ఫౌండేషన్ ట్రస్టు (డిఎంఎఫ్టీ) పద్దు నుంచి విడుదల చేస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది. ప్రభుత్వం పెట్టిన నిబంధన మేరకు.. జిల్లాల వారీగా పాఠశాలలు, వాటిలో చదువుకుంటున్న విద్యార్థుల సంఖ్య తదితర వివరాలను సేకరించిన విద్యాశాఖ ప్రభుత్వానికి సమర్పించింది. విద్యాశాఖ తయారు చేసిన నివేదికను గనుల శాఖకు అందజేసింది. ఆ నివేదికలోని వివరాల ప్రకారం డిఎంఎఫ్టీ కింద 3 నెలలకు అవసరమైన 40 కోట్ల 83 లక్షల నిధులను వెంటనే విడుదల చేయాలని సింగరేణి సీఎండీని కోరుతూ గనుల శాఖ సంచాలకుడు లేఖ రాశారు. అయితే విద్యాశాఖ నివేదికలోని వివరాలు ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారాయి. అయితే సమగ్ర శిక్ష ప్రాజెక్టు సమావేశం కోసం గతేడాది జనవరిలో రేవంత్ రెడ్డి సర్కార్ కేంద్ర విద్యాశాఖకు నివేదిక సమర్పించిన విషయం తెలిసిందే. అయితే ఆ సమయంలో విద్యాశాఖ రిపోర్టు ప్రకారం 2023-24 విద్యా సంవత్సరంలో జీరో స్టూడెంట్ పాఠశాలలు 1213 ఉన్నట్లు తేల్చింది. అయితే తాజాగా విద్యాశాఖ ఇచ్చిన రిపోర్ట్ ప్రకారం ఆ సంఖ్య మరింత పెరగటం ఇప్పుడు అందరినీ ఆశ్చర్యమే కాదు ఆందోళనను కూడా కలిగిస్తోంది. ఓవైపు రాష్ట్రంలో ప్రతి గ్రామానికి, ప్రతి తండాకు పాఠశాలలు ఉండేలా చర్యలు తీసుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటిస్తున్న నేపథ్యంలో ఇప్పటికే ఒక్క విద్యార్థి కూడా లేకుండా 18 వందల స్కూళ్లు ఉన్నాయని తేలటంతో ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోనుందన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

# దీపావళికి ఉచిత గ్యాస్ ఇస్తాం

- కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు
- మంగళగిరి సీకే కన్వెన్షన్ హాల్లో కూటమి ఎమ్మెల్యేలతో చంద్రబాబు సమావేశం
- పథకాలు ఒక్కొక్కటి అమలు చేస్తామని వెల్లడి
- మూడు పార్టీలు ఇదే సమన్వయంతో ముందుకెళ్లాలని పిలుపు

మంగళగిరి (ప్రశ్న న్యూస్) కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులైన సందర్భంగా ఏపీ సీఎం చంద్రబాబు మంగళగిరిలోని సీకే కన్వెన్షన్ లో ఎమ్మెల్యేలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఉచిత గ్యాస్ ను దీపావళికి అందిస్తామని చెప్పారు. సంక్షేమ పథకాలన్నీ ఒకదాని తర్వాత ఒకటి అమలు చేస్తామని వెల్లడించారు. ఇవాళ మంత్రివర్గ సమావేశంలో చాలా సమస్యల పరిష్కారానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. వరద బాధితులందరికీ సాయం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని చంద్రబాబు స్పష్టం చేశారు. తప్పులు చేసిన వారిని వదిలిపెట్టే ప్రసక్తేలేదని హెచ్చరించారు. తప్పిదాలకు పాల్పడిన వారిని చట్ట ప్రకారం శిక్షిస్తామని పేర్కొన్నారు. చట్టాన్ని పరిరక్షించడానికి వ్యవస్థలు ఉన్నాయని, చట్టాన్ని ఎవరూ చేతుల్లోకి తీసుకోవద్దని అన్నారు.కూటమి పార్టీల గురించి చెబుతూ, ప్రస్తుతం ఉన్న సమన్వయమే భవిష్యత్తులోనూ మూడు పార్టీల మధ్య ఉంటుందని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. అభిప్రాయభేదాలు లేకుండా ముందుకు సాగాలని టీడీపీ, జనసేన, బీజేపీ ఎమ్మెల్యేలకు పిలుపునిచ్చారు. సుదీర్ఘకాలం ఒకే ప్రభుత్వం ఉంటేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని స్పష్టం చేశారు. వైసీపీ నేతలు నిత్యం విష ప్రచారం చేస్తూనే ఉన్నారని, మనం ఏం చేస్తున్నామో ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఎల్లుండి నుంచి ఆరు రోజుల పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి పనుల గురించి ప్రజలకు తెలియజెప్పాలని కూటమి ఎమ్మెల్యేలకు సీఎం చంద్రబాబు సూచించారు.ఇక, తిరుమల వ్యవహారాలపైనా చంద్రబాబు స్పందించారు. గతంలో తిరుమల లడ్డూ నాణ్యతపై తీవ్ర విమర్శలు వచ్చాయని గుర్తుచేశారు. గతంలో వెంకటేశ్వరస్వామి పవిత్రతను దెబ్బతీశారని, తిరుమల అన్నదానంలో నాణ్యత పాటించలేదని ఆరోపించారు. దేవుడి ప్రసాదాన్ని అపవిత్రం చేసేలా నాసిరకం పదార్థాలు వాడారని మండిపడ్డారు. దేవుడి ప్రసాదంలో నెయ్యికి బదులు, జంతువుల కొవ్వు వాడారని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీవారి ప్రసాదానికి స్వచ్ఛమైన నెయ్యి వాడాలని చెప్పామని, ప్రస్తుతం దేవుడి ప్రసాదం నాణ్యత పెరిగిందని వెల్లడించారు. వెంకటేశ్వరస్వామి పవిత్రతను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.

# కేసీఆర్ చరిత్ర చెరిపేస్తే చెరిగిపోయేది కాదు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో పదేళ్ల కేసీఆర్ పాలనలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల రంగం అభివృద్ధిలో పరుగులు పెట్టిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో గత పదేళ్లలో ఎంఎస్ఎంఈల వృద్ధి రేటు 11 శాతం నుంచి 15 శాతం ఉందని స్వయంగా కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారికంగా లెక్కలతో సహా వివరించిందన్నారు. కేసీఆర్‌పై బురద చల్లాలని తప్పుడు ఆరోపణలు చేసినప్పటికీ లెక్కలు మాత్రం అబద్ధాలు చెప్పవని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని తక్కువ చేసి చూపాలని ఎంత ప్రయత్నించినప్పటికీ అది సాధ్యం కాలేదని పేర్కొన్నారు. బుధవారం ప్రభుత్వం విడుదల చేసిన ఎంఎస్ఎంఈ పాలసీకి సంబంధించి బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధిని ప్రస్తావించిన అంశాన్ని కేటీఆర్ గుర్తు చేశారు.

### అదే నిజం

సూర్యుడు తూర్పున ఉదయిస్తాడన్నది ఎంత నిజమో.. కేసీఆర్ తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశాడన్నది అంతే నిజమని కేటీఆర్ అన్నారు. '2018 - 2023 మధ్యలో టీఎస్ ఐపాస్ ద్వారా పెరిగిన సగటు పెట్టుబడులు 115 శాతం ఉన్నాయి. జీఎస్డీపీలో ఎంఎస్ఎంఈల వాటాలో 10 శాతం వృద్ధి చెందింది. ఏటా ఎంఎస్ఎంఈల సంఖ్య 15 శాతం పెరిగింది. ఎంఎస్ఎంఈల కారణంగా ఉపాధి 20 శాతం పెరిగింది. ఎంఎస్ఎంఈల్లో ఎస్సీ, ఎస్టీ మహిళలు 30 శాతం ఉద్యోగాలు పొందారు. 2020 - 2023 మధ్యలో అతి తక్కువ ఎంఎస్ఎంఈలు మూసివేయబడ్డ రాష్ట్రం తెలంగాణ. కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన టీఎస్ఐపాస్ వంటి ప్రగతిశీల విధానాలు, చిన్న పరిశ్రమలకు ఇచ్చిన ప్రోత్సాహకాలతోనే ఈ అద్భుత ప్రగతి సాధ్యమైంది. కేసీఆర్ హయాంలో జరిగిన అభివృద్ధి గురించి రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఒప్పుకోక తప్పదు.' అని కేటీఆర్ పేర్కొన్నారు.

# వైసీపీకి బాలినేని రాజీనామా

అమరావతి (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి షాకుల మీద షాకులు తగులుతున్నాయి. తాజాగా మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి వైసీపీకి రాజీనామా చేశారు. అయితే వైసీపీని ఎంతమంది నేతలు వీడుతున్నా కూడా వైఎస్ఆర్ కుటుంబానికి అత్యంత సన్నిహితుడు, వైఎస్ జగన్‌కు బంధువు అయిన బాలినేని శ్రీనివాసరెడ్డి పార్టీని వీడటం పెద్ద దెబ్బేనని చెప్పొచ్చు. ఇక రాజీనామా చేసిన తర్వాత బాలినేని శ్రీనివాసరెడ్డి మీడియాతో మాట్లాడారు. వైసీపీ పార్టీ తీరుపైనా, వైఎస్ జగన్ మీద సునిశిత విమర్శలు చేశారు. "జగన్ తీసుకున్న కొన్ని నిర్ణయాలను గత మూడేళ్ల నుంచి వ్యతిరేకిస్తున్నా. ఇప్పుడు కూడా కొన్ని కారణాల వలన పార్టీ నుంచి బయటకు వస్తూ నిర్ణయం తీసుకున్నా. వైసీపీలో కోటరీ నడుస్తోంది. ఇప్పుడు కూడా నడుస్తోంది. తల్లి కాంగ్రెస్‌లో పిల్ల కాంగ్రెస్ విలీనం జరుగుతుందనిన నేనెప్పుడూ అనలేదు. వైసీపీలోని కొంతమంది కోటరీయే దీనికి కారణం. వైసీపీలోని కోటరీనే దీనిని సృష్టించి తప్పుడు ప్రచారం చేశారు. నేను వైసీపీలో ఉండటం కూడా వారికి ఇష్టం లేదు. ప్రభుత్వం నిర్ణయాల వలన తప్పులు జరుగుతున్నాయని అధిష్టానానికి పదే పదే చెప్పా. పార్టీ బాగుండాలని చెప్పా దానిని కూడా వ్యతిరేకంగా తీసుకున్నారు. ఒంగోలు ఎంపీ సీటు విషయంలోనూ మాగుంట శ్రీనివాసులరెడ్డికి ఇవ్వాలంటే ఒప్పుకోలేదు. చిత్తూరు నుంచి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని పెద్ద నాయకుడని తీసుకువచ్చారు. చిత్తూరు నుంచి తెచ్చి ఒంగోలులో పోటీ చేయించడం ఏమిటీ" అంటూ బాలినేని వైసీపీ తీరుపై విమర్శలు గుప్పించారు.

మరోవైపు వైసీపీ పార్టీకి, పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసిన బాలినేని శ్రీనివాసరెడ్డి.. ఆ లేఖను వైఎస్ జగన్‌కు పంపించారు. ఈ లేఖలో రాజీనామాకు గల కారణాలను వివరించారు బాలినేని. కొన్ని కారణాల రీత్యా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నానన్న బాలినేని శ్రీనివాసరెడ్డి రాష్ట్రం ప్రగతి పథంలో వెళ్తే రాజకీయాలకు అతీతంగా అభినందిస్తానని చెప్పుకొచ్చారు ప్రజాశేయస్సే రాజకీయాలకు కొలమానమని చెప్పిన బాలినేని శ్రీనివాసరెడ్డి విలువలను నమ్ముకుని 5 సార్లు ఎమ్మెల్యేగా, 2 సార్లు మంత్రిగా చేశానన్నారు. ఆ తృప్తి, గర్వం తనకు ఉందని చెప్పుకొచ్చారు.ల

వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబానికి అత్యంత సన్నిహితుడిని అయినా రాజకీయాలు, బంధుత్వాలు వేరువేరని అభిప్రాయపడ్డారు. వైఎస్ జగన్ రాజకీయ నిర్ణయాలు సరిగా లేకుంటే అడ్డుకున్నానన్న బాలినేని మొహమాటాలకు పోలేదన్నారు.

ఇక రాజకీయాల్లో భాష గౌరవంగా ఉండాలని హుందాగా రాజకీయాలు చేయాలన్నారు. ప్రజల తీర్పే తనకు శిరోధార్యమన్న బాలినేని రాజకీయాలకు అతీతంగా అందరికీ సాయం చేశానన్నారు. మరోవైపు బాలినేని శ్రీనివాసరెడ్డి జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో నేడు భేటీ కానున్నారు. నేటి భేటీ తర్వాత ఆయన తన రాజకీయ భవిష్యత్ కార్యాచరణ ప్రకటించే అవకాశం ఉంది.

# తెలంగాణ పీసీసీ చీఫ్ కీలక నిర్ణయం

నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. ఇక జమిలి ఎన్నికలకు సంబంధించిన బిల్లును కేంద్ర ప్రభుత్వం వచ్చే పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ప్రవేశపెట్టేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. ఇక ప్రస్తుత ఎన్డీఏ సర్కారు హయాంలోనే జమిలి ఎన్నికలు అమలు చేసి తీరుతామని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఇటీవలె తేల్చి చెప్పారు. ఇక గత నెలలో ఎర్రకోట వేదికపై చేసిన స్వాతంత్ర్య దినోత్సవం ప్రసంగంలో ప్రధాని నరేంద్ర మోదీ జమిలి ఎన్నికల నిర్వహణపై మాట్లాడారు. సంవత్సరం పొడవునా దేశంలోని ఏదో ఒక రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతూనే ఉన్నాయని వీటి కారణంగా దేశ పురోగతిపై ప్రభావం పడుతోందని ప్రధాని ఆందోళన వ్యక్తం చేశారు. ఇందుకు జమిలి ఎన్నికలే పరిష్కారమని తేల్చి చెప్పారు. వన్ నేషన్ వన్ ఎలక్షన్ దిశగా అన్ని రాష్ట్రాలు ముందుకు రావాలని ప్రధాని పిలుపునిచ్చారు.దేశంలో జమిలి ఎన్నికలు నిర్వహించడంపై రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని ఉన్నత స్థాయి కమిటీ ఇప్పటికే కీలక ప్రతిపాదనలు చేసింది. వన్ నేషన్ వన్ ఎలక్షన్ సాధ్యమే అని పేర్కొన్న కమిటీ తమ అధ్యయనానికి సంబంధించిన నివేదికను రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు ఇప్పటికే అందజేసింది. ముందుగా లోక్‌సభతోపాటు అన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలని పేర్కొన్న కమిటీ అవి పూర్తయిన 100 రోజుల లోపు స్థానిక సంస్థలకు ఎన్నికలు జరపాలని సిఫార్సు చేసింది. ఒకవేళ ఏదైనా రాష్ట్రంలో హంగ్ ఏర్పడితే అవిశ్వాస తీర్మానాన్ని పెట్టాల్సి ఉంటుందని పేర్కొంది. ఆ తర్వాత మరో 5ఏళ్లకు ఎన్నికలను మళ్లీ నిర్వహించాల్సి ఉంటుందని తెలిపింది. అయితే మొట్టమొదటిసారి నిర్వహించే ఒకే దేశం ఒకే ఎన్నికకు అన్ని రాష్ట్రాల అసెంబ్లీ కాలపరిమితిని లోక్‌సభ కాలపరిమితి నాటికే ముగుస్తుందని కోవింద్ కమిటీ తేల్చి చెప్పింది. కమిటీలో జమిలి ఎన్నికలపై ఏకాభిప్రాయం కుదిరినట్లు పేర్కొంది. ఇక జమిలి ఎన్నికల నిర్వహణ కోసం ముందస్తు ప్రణాళికలు అవసరమని కమిటీ తెలిపింది. ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఎలక్షన్ సామాగ్రి, సిబ్బంది, భద్రతా బలగాలను ప్రభుత్వం ముందుగానే సిద్ధం చేసుకోవాల్సి ఉంటుందని సూచించింది. ఉమ్మడి ఓటర్ల జాబితా, ఆయా రాష్ట్రాల అధికారులతో కలిసి లోక్‌సభ, అసెంబ్లీ, స్థానిక సంస్థల ఎన్నికలకు ఓటర్ ఐడీ కార్డులను రూపొందించాల్సి ఉంటుందని పేర్కొంది. అంతేకాకుండా వన్ నేషన్ వన్ ఎలక్షన్ ద్వారా పారదర్శకత పెరుగుతుందని కోవింద్ కమిటీ అభిప్రాయం వ్యక్తం చేసింది. ఇక జమిలి ఎన్నికల ద్వారా దేశ ప్రజల ఆకాంక్షలు సాకారం అవుతాయని కోవింద్ కమిటీ పేర్కొంది. అంతేకాకుండా దేశంలో పాలనావ్యవస్థ మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపింది. అయితే ఒకే దేశం ఒకే ఎన్నిక నిర్వహణపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీతోపాటు బీజేపీ నేతలు అంతా తరచూ ప్రస్తావిస్తూనే ఉన్నారు. ఇక 2024 లోక్‌సభ ఎన్నికల మేనిఫేస్టోలో కూడా బీజేపీ జమిలి ఎన్నికలను చేర్చడం గమనార్హం.

# తెలంగాణ సచివాలయంలో మెరిసిన రాజీవ్ గాంధీ విగ్రహం

- ఆవిష్కరించిన సిఎం రేవంత్ రెడ్డి
- పాల్గొన్న పీసీసీ చీఫ్, మంత్రులు, ఎమ్మెల్యేలు
- హాజరైన ఫిషరీస్ కార్పొరేషన్ ఛైర్మన్ మెట్టు సాయి కుమార్



**సైఫాబాద్ ( ప్రశ్న న్యూస్)** తెలంగాణ పాలనా ప్రధాన కార్యాలయం డా. బీ.ఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం ఎదురుగా రాజీవ్ గాంధీ విగ్రహావిష్కరణ ఘనంగా నిర్వహించారు.ఈ మేరకు ఆధునిక భారత నిర్మాత, సాంకేతిక విప్లవ ప్రదాత, మాజీ ప్రధానమంత్రి, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ నాయకులతో కలిసి 'తెలంగాణ ఫిషరీస్ కార్పొరేషన్ ఛైర్మన్ మెట్టు సాయికుమార్, మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ నేరేళ్ల శారద తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీలకు పరిశ్రమల స్థాపనలో ప్రోత్సాహం

- తెలంగాణ ఎంఎస్ఎంఈ పాలసీలో కీలక విషయాలు




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) సొంత ఉపాధి కేంద్రం పెట్టుకోవాలనేది యువతకు కల. సాంకేతిక ప్రపంచంలో స్టార్టప్ లు పెట్టుకోవడం ఎలాగో తయారీ రంగంలో సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలు అలా పెట్టుకుని సొంత కాళ్లపై నిలబడి మరో పది మందికి ఉపాధి కల్పించాలని పట్టుదలతో శ్రమించేవారు ఉంటారు. ఇలాంటి వారికి ప్రోత్సాహం ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ప్రత్యేకంగా ఈ సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలను ప్రోత్సహించేందుకు ప్రత్యేకంగా ఎంఎస్ఎంఈ పాలసీని ప్రకటించింది. శిల్పకళా వేదికలో జరిగిన కార్యక్రమంలో రేవంత్ రెడ్డి ఈ పాలసీని విడుదల చేసి తమ ప్రభుత్వ లక్ష్యాలను వివరించారు.

### పారిశ్రామిక పార్కుల్లో ఇరవై శాతం ఎంఎస్ఎంఈలకే

తెలంగాణ ప్రభుత్వం కొత్తగా ఇరవై పారిశ్రామిక పార్కులను ఏర్పాటు చేయాలనుకుంటోంది. అందులో ఇరవై శాతం ప్లాట్లను చిన్న పరిశ్రమల కోసం రిజర్వ్ చేస్తారు. అలాగే ఔటర్ రింగ్ రోడ్ రీజనల్ రింగ్ రోడ్ మధ్య ప్రభుత్వం పది పారిశ్రామిక పార్కులను నిర్మించబోతోంది. వీటిలో ఐదు ప్రత్యేకంగా సూక్ష్మ చిన్నతరహా పరిశ్రమల కోసమే కేటాయిస్తారు. ప్రతి పారిశ్రామిక పార్కులో మహిళలకు ఐదు శాతం ఎస్సీ, ఎస్టీ పారిశ్రామిక వేత్తలకు పదిహేను శాతం ప్లాట్లు రిజర్వ్ చేస్తారు.

### ఎంఎస్ఎంఈ సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు

ప్రభుత్వం చిన్నతరహా పరిశ్రమలను ప్రత్యేకంగా కసరత్తు చేసి గుర్తించింది. మొత్తంగా ఆరు సమస్యలను గుర్తించింది. భూమి , మూలధనం, ముడిపదార్థాలు, శ్రామిక శక్తి, సాంకేతిక సౌలభ్యత, మార్కెట్‌తో అనుసంధానం వంటి సమస్యల వల్ల సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలకు సవాళ్లుగా ఉన్నాయని ప్రభుత్వం గుర్తించింది. ఈ సమస్యను అధిగమించడానికి కొత్త పాలసీలో దాదాపుగా నలభై ప్రతిపాదనలు చేసింది. సరసమైన ధరలకు భూమిని అందుబాటులో ఉంచడం దగ్గర నుంచి అన్ని అంశాల్లో ప్రభుత్వ పరమైన సాయం అందించాలని నిర్ణయించారు. మొత్తంగా ఎంఎస్ఎంఈలు ఎదుర్కొంటున్న సమస్యలన్నింటినీ వెన్నుదన్నుగా ఉండాలని నిర్ణయించుకున్నారు.

### టీఎస్ఐపాస్ తో పెద్ద పరిశ్రమలకే ప్రయోజనం

ఇప్పటికే తెలంగాణకు పారిశ్రామిక పాలసీ ఉంది. దాన్ని టీఎస్లఐపాస్ గా పిలుస్తున్నారు. అయితే ఇది పెద్ద పరిశ్రమలకు ఎంతో ప్రయోజనకరంగా ఉన్నప్పటికీ చిన్న , సూక్ష్మ తరహా పరిశ్రమల విషయంలో ప్రయోజనకరంగా లేదు. అందుకే సీఎం రేవంత్ రెడ్డి సూచనల మేరకు ఎంఎస్ఎంఈలకు కొత్త పాలసీ రూపొందించామని ఉన్నతాధికారి జయేష్ రంజన్ ప్రకటించారు. చిన్న పరిశ్రమలకు ప్రభుత్వం వైపు నుంచి పూర్తి స్థాయి సహకారం ఉంటుందన్నారు.

# గ్రామీణ ఓటర్ జాబితా రూపకల్పనలో అందరూ సహకరించాలి.

**సెప్టెంబర్ 21 లోపు ఓటర్ జాబితాపై అభ్యంతరాలను ఎంపీడీఓలకు అందజేయాలి.**

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

మంథని ( ప్రశ్న న్యూస్) పెద్దపల్లి జిల్లా పరిధిలోని సెప్టెంబర్ 28న గ్రామాలలో వార్డుల వారీగా తుది ఓటరు జాబితా ప్రచురణ ఒక కుటుంబంలోని సభ్యులందరి ఓట్లు ఒకే వార్డు పరిధిలోకి వచ్చేలా కార్యాచరణ గ్రామీణ ఓటర్ల జాబితా రూపకల్పన పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టరు గ్రామీణ ఓటర్ జాబితాను పకడ్బందీగా రూపొందించేందుకు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ సంపూర్ణ సహకారం అందజేయాలని, ఓటరు జాబితా రూపకల్పనపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ కోరారు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో గ్రామీణ ఓటర్ల జాబితా రూపకల్పన పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, గ్రామ పంచాయతీలకు 2వ సాధారణ ఎన్నికల నేపథ్యంలో గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితా రూపకల్పనకు రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిందని, ఈ షెడ్యూల్ ప్రకారం సెప్టెంబర్ 13న గ్రామ పంచాయతీలలో వార్డుల వారీగా ఓటరు జాబితా సిద్ధం చేసి గ్రామ పంచాయతీ కార్యాలయాలలో





ప్రదర్శించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. డ్రాఫ్ట్ ఓటరు జాబితాలో గల అభ్యంతరాలు, నూతన ఓటర్ నమోదు దరఖాస్తులను సెప్టెంబర్ 21 లోపు సంబంధిత మండలాల ఎంపీడీఓలకు లిఖిత పూర్వకంగా సమర్పించాలని, సెప్టెంబర్ 26 లోపు అభ్యంతరాలను పరిష్కరించి, సెప్టెంబర్ 28న తుది ఓటర్ జాబితా విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. సెప్టెంబర్ 19న మండల స్థాయిలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో గ్రామీణ ఓటర్ జాబితా పై సమావేశం నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. గ్రామీణ ఓటరు జాబితాలో ఉన్న అభ్యంతరాలు, నూతన ఓటరు నమోదుకు సెప్టెంబర్ 21 వరకు ఉన్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.

ఒక కుటుంబంలోని సభ్యులందరికీ ఒకే వార్డులో ఓట్లు ఉండేలా కార్యాచరణ రూపొందించామని కలెక్టర్ తెలిపారు. గ్రామీణ ఓటరు జాబితా పకడ్బందీగా తయారు చేసేందుకు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ సంపూర్ణ సహకారం అందజేయాలని, ఓటర్ జాబితా రూపకల్పన పై క్షేత్రస్థాయిలో విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బ్రహ్మయ్య, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి శశిభూషణ్ కాచే, సిపిఐ పార్టీ ప్రతినిధి టి. సదానందం, తెదేపా పార్టీ జిల్లా అధ్యక్షులు ఎ.తిరుపతి, భారాసా పార్టీ ప్రతినిధి ఉప్పు రాజ్ కుమార్, భాజాపా పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ పి.సంపత్ రావు, సిపిఎం పార్టీ ప్రతినిధి ముత్యం రావు, బీఎస్పీ పార్టీ ప్రతినిధులు శారద రాజ నర్సింగ్, కాంగ్రెస్ పార్టీ రామగుండం ఇన్చార్జి ఆశ్ పాషా, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణలో కళాశాలలు మూతపడతాయా?

**విజయ్ కుమార్ నారమళ్ల జర్నలిస్ట్,?**



మంథని ( ప్రశ్న న్యూస్) తెలంగాణలో కళాశాలలు మూసివేస్తారా? కార్పొరేట్ కళాశాలల విద్య దోపిడీకి ప్రభుత్వం చెక్ పెట్టబోతుందా? అంటే అవుననే చెప్పాలి, నేషనల్ ఎడ్యుకేషనల్ పాలసీ, నూతన విద్యా వ్యవస్థ ను,మన రాష్ట్రంలో కూడా అమలు చేయడానికి సర్కార్ చర్చలు జరుగుతుంది, 5౦3౦3౦4 కేంద్రం తెచ్చిన ఈ విద్యా విధానాన్ని తెలంగాణ ప్రభుత్వం అమలు చేయడానికి చర్చలు జరుపుతుంది, ఈ విధానం కనుక వచ్చే ఏడాది నుండి అమలులోకి వస్తే, ఇక ఇంటర్మీడియట్ బోర్డు రద్దుచేసి స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో విద్య జరుగుతుంది, "మొదటి ఐదేండ్లు ప్రి ప్రేమరీ 1వ 2వతరగతులు ఉంటాయి"తరువాత మూడేళ్లు 3,4,. 5వ తరగతులు ఉంటాయి, తరువాత మూడేళ్లు 6,7 . 8వ తరగతులు ఉంటాయి, చివరి నాలుగు సంవత్సరాలు 9,10,11,12వ తరగతులు ఉంటాయి, ఇదంతా స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో, నేషనల్ ఎడ్యుకేషనల్ పాలసీ సలహాలతో పనిచేస్తుంది, ఇది అమలు అయితే వచ్చే ఏడాది నుండి కళాశాలలను రద్దు చేస్తారు, ఈ కొత్త విద్యా విధానంలో 5వ తరగతి వరకు మాతృభాషలోనే విద్యను బోధించాల్సి ఉంటుంది, ఈ నూతన విద్య విధానం దేశంలో తెలుగు రాష్ట్రాలు ఐదు రాష్ట్రాలు మినహా దేశం అంతటా అమలవుతుంది, ఈ విద్యా విషయమై తెలుగు రాష్ట్రాలని కేంద్ర ప్రభుత్వం అమలు చేయమని కోరడం జరిగింది, బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఈ విధానాన్ని పట్టించుకోకపోవడం వల్ల, మిగతా రాష్ట్రాల్లో 2020 నుండి నూతన విద్యా విధానం అమలు అవుతుంది, తెలుగు రాష్ట్రాల్లో తప్పకుండా ఈ విధానాన్ని అమలు చేయాలని కేంద్రం కోరినట్లు సమాచారం, దాదాపుగా రాష్ట్ర ప్రభుత్వం ఈ విధానాన్ని వచ్చే ఏడాది నుండి అమలు చేయాలని ప్రయత్నం చేస్తుంది, ఒకవేళ ఈ విద్యా విధానం వల్ల ప్రజలకి న్యాయం జరుగుతుందని, కార్పొరేట్ కళాశాలలో విద్య దోపిడి ఆగిపోతుందని, మేధావులు హర్షం వ్యక్తం చేస్తున్నారు, ఏ మాత్రం ఆలస్యం చేయకుండా ఈ నూతన విద్యా విధానాన్ని రాష్ట్రంలో అమలు చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు..

# రాచరిక పాలన నుంచి ప్రజాస్వామ్య దిశగా ప్రజాపాలన

# రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద.

## ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ గ్యారంటీ పథకాల అమలుకు చర్యలు.

మంథని ( ప్రశ్న న్యూస్) ఇందిరా మహిళా శక్తి క్రింద మహిళల ఆర్థిక ఎదుగుదలకు తోడ్పాటు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో మౌళిక వసతుల కల్పనతెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలలో పాల్గొన్న రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన రాచరిక పాలన నుంచి ప్రజాస్వామ్యం దిశగా హైదరాబాద్ సంస్థానం విలీనమైన రోజున మనం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం గా నిర్వహించుకుంటున్నామని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించిన తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలలో రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద పాల్గొన్నారు. మంగళవారం ఉదయం ముఖ్య అతిథి పోలీసు గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకావిష్కరణ చేసారు. అనంతరం ముఖ్య అతిథి తన సందేశాన్ని తెలియజేసారు. 1948 సంవత్సరం సెప్టెంబర్ 17వ తారీఖు చరిత్రలో చాలా ప్రాముఖ్యత ఉందని, 76 సంవత్సరాల క్రితం ఇదే రోజున హైదరాబాద్ సంస్థానం రాచరిక పాలన నుంచి ప్రజాస్వామ్య భారత దేశంలో అంతర్భాగంగా మారిందని అన్నారు. తెలంగాణ ప్రజాస్వామిక స్వేచ్ఛను పొందడం కోసం ఆనాటి యావత్ సమాజం ఉద్యమించిందని, ఆదివాసీ యోధుడు కొమురం భీమ్, దొడ్డి కొమురయ్య, రావి నారాయణ రెడ్డి, స్వామి రామానంద తీర్థ, భీంరెడ్డి నర్సింహారెడ్డి, వీర వనిత చాకలి ఐలమ్మ, ప్రజా ఉద్యమానికి సేనాధిపతిగా నిలిచిన ఆరుట్ల రామచంద్రారెడ్డి, ఆరుట్ల కమలాదేవి, బొమ్మగాని ధర్మభిక్షం గౌడ్, దేవులపల్లి వేంకటేశ్వర్ రావు, బద్దం ఎల్లారెడ్డి వంటి ప్రజా నేతల త్యాగాలను సగర్వంగా స్మరించుకుందామని, తమ అక్షరాలతో ప్రజల్లో ఉత్తేజాన్ని నెలకొల్పిన సురవరం ప్రతాపరెడ్డి, ప్రజాకవి కాళోజి, మగ్దూం మొహియుద్దీన్, దాశరథి కృష్ణమాచార్య, సుద్దాల హనుమంతు, బండి యాదగిరి, షోయబుల్లాఖాన్ వంటి



సాహితీ మూర్తులకు ఘనమైన నివాళులర్పిద్దామని అన్నారు.ఆర్థిక క్రమశిక్షణను పాటిస్తూ ప్రజలకు ఇచ్చిన గ్యారెంటీ పథకాలను అమలు చేసే దిశగా ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 2 రోజుల వ్యవధిలోనే మహాలక్ష్మీ పథకం క్రింద మహిళలకు ఆర్టీసి బస్సులలో ఉచితంగా బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించామని, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా పథకాన్ని ప్రారంభించామని, రాష్ట్రంలోని పేదలకు గృహవసరాలకు 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేసేందుకు ప్రభుత్వం గృహజ్యోతి పథకాన్ని ప్రారంభించిందని అన్నారు. రైతు సంక్షేమమే ప్రథమ లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని, ఏకకాలంలో రుణమాఫీ అంశాన్ని ప్రస్తుత ప్రజా ప్రభుత్వం సుసాధ్యం చేసిందని, 2 లక్షల వరకు రైతులకు రుణమాఫీ చేశామని అన్నారు. మహిళలను ఆర్థికంగా ఎదిగేందుకు తోడ్పాటు అందించాలని ఉద్దేశంతో ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని రూపొందించి, వచ్చే 5 సంవత్సరాల కాలంలో దాదాపు లక్ష కోట్ల రుణాలు మహిళలకు అందేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రజలందరికి సకాలంలో



నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ప్రజా ప్రభుత్వం యూనివర్సల్ హెల్త్ కేర్ పాలసీ రూపొందిస్తుందని, రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని బలోపేతం చేసిందని మన జిల్లాలోని స్థానిక యువతకు ఉపాధి లభించే విధంగా వివిధ కోర్సులలో అవరమైన శిక్షణ అందించేందుకు ఎంపిడిఓ ప్రాంగణంలో ఆధునిక టాస్క్ సెంటర్ ను ఏర్పాటు చేశామని, యువత డ్రగ్స్, గంజాయి వంటి వాటికి అలవాటుపడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు, దీనిని నివారించేందుకు ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని అన్నారు. అనంతరం ముఖ్య అతిథి రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ మహిళా శిశు సంక్షేమ శాఖ, వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్ లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, ప్రిన్సిపాల్ జిల్లా, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్, అడిషనల్ కలెక్టర్లు జె .అరుణశ్రీ, శ్యాం ప్రసాద్ లాల్, డి.సి.పి. ఎం.చేతన, ఆర్.డి.ఓ. బి.గంగయ్య, కలెక్టరేట్ ఏ. ఓ. శ్రీనివాస్, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇనుముల సతీష్ పై మరో కేసు నమోదు .

**ఒక్కొక్కటిగా బయటికి వస్తున్న అక్రమాల చిట్టా.**

**బాధితులు ఎవరైనా ఉంటే పోలీస్ స్టేషన్ కు వచ్చి స్వచ్ఛందంగా ఫిర్యాదు చేయండి .**

**మంథని ఎస్ఐ డీ. రమేష్**



మంథని ( ప్రశ్న న్యూస్) మంథని మున్సిపల్ పరిధిలోని అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నాడని ఇనుముల సతీష్ అతనికి సహకరించిన అతని స్నేహితుడు రావికంటి సతీష్ పై మంథని పోలీస్ స్టేషన్ లో మరో కేసు నమోదు అయ్యింది.ముత్తారం మండలం రామకృష్ణపూర్ గ్రామానికి చెందిన బిరుదు శ్రీనివాస్ సూరయ్యపల్లిలో సర్వేనెంబర్ 329 బిఎస్ బాంక్యూట్ హాల్ నిర్మించుకున్నాడు.ఆ నిర్మాణానికి 10 లక్షలు డబ్బులు ఇవ్వాలని లేనిచో ఇంటిని కూల్చివేస్తానని గన్మెన్ సహా వచ్చి బెదిరించాడు. అతని స్నేహితుడు నేను సెటిల్మెంట్ చేస్తానని హైదరాబాదులో మీటింగ్ ఏర్పాటు చేశాడు.దానికి భయపడి బిరుదు శ్రీనివాస్ 5 లక్షల రూపాయలను అతని స్నేహితుడు రావి కంటి సతీష్ ఆకౌంటుకు పంపాను.మిగతా 5 లక్షల కొరకు పదేపదే బెదిరించాడు. ఆగస్టు 20 న వీరిద్దరు వచ్చి బిఎస్ బాంక్యూట్ హాల్ కు వచ్చి మిగతా డబ్బులు ఇవ్వకపోతే కోర్టులో ఫేల్ వేస్తామని బెదిరించాడు.ఇన్ని రోజులు వారికి భయపడి ఫిర్యాదు చేయలేదు. బుధవారం పోలీస్ స్టేషన్ కు బాధితుడు వచ్చి ఫిర్యాదు చేశాడు.ఇంకెవరైనా బాధితులు ఉంటే భయపడకుండా పోలీస్ స్టేషన్ కు వచ్చి స్వచ్ఛందంగా ఫిర్యాదు చేయాలని మంథని ఎస్ఐ డీ.రమేష్ తెలియజేశారు. ఒక్కొక్కటిగా వీరి పై అక్రమల చిట్టా బయటికి రావడంతో ఇంకా బాధితులు ఎంతమంది ఉన్నారో అనీ మంథని నియోజకవర్గ కేంద్రంలో పలువురు రకరకాలుగా చర్చించుకుంటున్నారు.

# మెడికల్, డెంటల్ కాలేజీలకు డీమ్డ్ యూనివర్సిటీల హెూదాను తక్షణమే రద్దు చేయాలి



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లెపల్లి స్వామి గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ స్టేట్ హెల్త్ మినిస్టర్ దామోదర రాజనర్సింహ ని రాష్ట్ర సచివాలయంలో కలిసి మెడికల్, డెంటల్ కాలేజీలకు డీమ్డ్ యూనివర్సిటీల హెూదాను తక్షణమే రద్దు చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లేపల్లి స్వామి గౌడ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్న డీమ్డ్ యూనివర్సిటీలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనార్టీ, దివ్యాంగుల రిజర్వేషన్లను అమలు చేయకుండా కేవలం డబ్బు ఉన్న ధనవంతుల పిల్లలకు మాత్రమే మెడికల్ ఉన్నత విద్యను అందే విధంగా విచ్చలవిడిగా మేనేజ్ మెంట్ కోటా ద్వార సీట్లు అమ్ముకొని విచ్చల దోపిడీకి అనుమతులను యుజిసి ద్వారా కేంద్ర ప్రభుత్వం ఇవ్వడం ద్వారా ప్రతిభ ఉన్న పేద విద్యార్థులకు మెడికల్ ఉన్నత విద్యను దూరం చేస్తూ సమాజంలో వెనుకబాటుతనానికి గురైన ఎస్సీ ఎస్టీ బీసీ , మైనార్టీ , దివ్యాంగులను మోసం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం కుట్రలను చేపడుతుందని కావున రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే మేల్కొని ఈ డీమ్డ్ యూనివర్సిటీల అనుమతులను తక్షణమే రద్దు చేయాలని హెల్త్ మినిస్టర్ దామోదర రాజనర్సింహ ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో వినోద్, బాలరాజు, మహేష్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఎలాంటి ఆపశ్రుతులు లేకుండా భక్తిశ్రద్ధలతో వినాయకుడి నిమజ్జనం





శ్రీశైలం( ప్రశ్న న్యూస్) శ్రీశైలం గ్రామ పరిధిలో కొలువైన గణనాథుల నిమజ్జన ఉత్సవ కార్యక్రమం బుధవారం వైభవంగా ప్రారంభమైంది. శ్రీశైలం వినాయక విగ్రహాలను కమిటీ సభ్యులు నిమజ్జనానికి అత్యంత భక్తి శ్రద్ధలతో తీసుకెళుతున్నారు. నిమజ్జనం ఉత్సవంలో భాగంగా ఏర్పాటు చేసిన వాయిద్యాలు, డప్పు కళా ప్రదర్శనలు స్థానికులను ఆకట్టుకున్నాయి. అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండ వన్ టౌన్ సీఐ ప్రసాద్ రావు పోలీసులు చర్యలు తీసుకున్నారు.

# శ్రీశైలం దేవస్థానం లో ప్రీమియర్ లీగ్ లో పాల్గొన్న 12 టీమ్స్



శ్రీశైలం ( ప్రశ్న న్యూస్) నంద్యాల జిల్లా శ్రీశైలం మండలంలో మొట్టమొదటిసారిగా ప్రీమియర్ లీగ్ ప్రారంభం ఇందులో భాగంగా 12 టీమ్స్ లో ఎస్ బి మ్ ఎస్ టీం గెలుపు సొంతం చేసుకుంది మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు శివరాం కు సీనియర్ ప్లేయర్స్ తో నగేష్ మరియు శివ బాలకృష్ణ చేతులమీదుగా అవార్డు అందుకున్నారు ఆర్గనైజర్ బాబు రావు పాల్గొన్నారు.

# శ్రీశైలం పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం పట్టివేత



శ్రీశైలం ( ప్రశ్న న్యూస్)శ్రీశైలం గ్రామం మండలంలోని తోలోగెట్ వద్ద రాబడిన సమాచారం మేరకు సుందిపెంట కు చెందిన భూమన వెంకటేశ్వర్లు శ్రీశైలం గ్రామానికి మాణిక్యమ్మ సెలకు చెందిన మాన్ల శివ అనగా శ్రీశైలం గ్రామం, మండలంలోని వద్ద రాబడిన సమాచారం మేరకు శ్రీశైలం గ్రామానికి చెందిన వీరిని శ్రీశైలం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ రావు వారి సిబ్బంది రఘునాథుడు, బాలకృష్ణ, మహేష్, నారాయణ పట్టుకొని వారిని అరెస్టు చేసి, వారి వద్ద ఉన్న 19 ఓల్డ్ టైమర్ బ్లూ క్లాసిక్ విస్కీ బాటిల్ (180ఎం ఎల్)లను స్వాదీన%శీ% చేసుకొని వారి పై కేసు సమోదు చేయడమైనది.

# అంగన్ వాడి సేవలను వినియోగించుకోండి

**మంథని సీడీపీఓ పుష్పలత**



మంథని ( ప్రశ్న న్యూస్) మంథని నియోజకవర్గ పరిధిలోని అర్హులైన ప్రతి ఒక్కరూ అంగన్ వాడి సేవలను వినియోగించుకోవాలని మంథని ఐసీడిఎస్ సీడీపీఓ పుష్పలత అన్నారు. రామగిరి మండలం సుందిళ్ల గ్రామంలో బుధవారం పోషణ్ మహా కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పిల్లలకు పౌష్టికాహారం అందించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఎస్.ఎస్.ఎఫ్.పీ ప్రోగ్రాంలో భాగంగా అంగన్వాడి ల్-1,2,3 సెంటర్లలో లోప పోషణ పిల్లలను గుర్తించడం జరిగింది. అదేవిధంగా అన్నప్రసన్నం, అక్షరాభ్యాసం, శ్రీమంతాలు చేశారు. ఈ కార్యక్రమంలో రామగిరి వైద్యధికారి ప్రదీప్ కుమార్,ఐసీడిఎస్ సూపరవైజర్ కొప్పుల.అనిత, జల్లారం డాక్టర్. సల్మా బేగం,ఎంపీహెచ్ఈఓ ఏ.సీతారామయ్య, ఎం.ఎల్.హెచ్.పి రూప, ఏ.ఎన్.ఎం స్వరూప,అంగన్ వాడి టీచర్స్ జి. పద్మ, బి.విజయ,ఈ.చంద్రకళ,అనూష,వసంత, ఆశ వర్కర్లు లక్ష్మీ, రాజేశ్వరి పాల్గొన్నారు,

# మహిళలపై నేరాల అరకట్టేందుకు ప్రత్యేక శ్రద్ధ

## - అని జిల్లాల్లో సైబర్ పోలీసు స్టేషన్లు
## - డీజీపీ ద్వారకా తిరుమల రావు



**ఏలూరు** ఏలూరు రేంజ్ లో ఉన్న ఏలూరు జిల్లా పశ్చిమగోదావరి జిల్లా కృష్ణాజిల్లా తూర్పుగోదావరి జిల్లా కాకినాడ జిల్లా, బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాల ఎస్పీలతో డిజిపి ద్వారకా తిరుమలరావు బుధవారం నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. డీజీపీ మాట్లాడుతూ ప్రతి జిల్లాలో పోలీసులకు నేర పరిశోధన పై అవగాహన కల్పించాం. స్తుతం గంజాయి అక్రమ రవాణా అక్రమ వినియోగం గంజాయి నివారణపై ఎక్కువ ఫోకస్ పెట్టాం.మైనర్ బాలికలపైజరుగుతున్న అత్యాచారాలను అరికట్టేందుకు ప్రత్యేకమైన శ్రద్ధ పెడతామని అన్నారు, కొంతకాలంగా జిల్లాల్లో ఉన్న సవాళ్లపై చర్చించుకోవడం జరిగింది అని అన్నారు.క్షేత్రస్థాయిలో బేసిక్ పోలీస్ బాగా చేయాలని కోరుకుంటున్నాం. పోలీస్ సిబ్బందితోపాటు ఎస్సైలు, సీఐలు, డీఎస్పీలు కూడా బేసిక్ పోలీసింగ్ చేసుకుంటూ ఉండాలి. సిబ్బంది యొక్క కొరతను అధిగమించుట కొరకు త్వరలో పోలీసులను రిక్రూట్ చేస్తాం, కొంత టైం పడుతుందపి అన్నారు.మహిళలు మరియు మైనర్ బాలికలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని అన్నారు.గంజాయి, మాదకద్రవ్యాల పై ప్రజలకు అన్ని పోలీస్ స్టేషన్ ప్రాంతాలలో ఉన్న అన్ని స్కూళ్లు కాలేజీలు వద్ద విద్యార్థిని విద్యార్థులకు గంజాయి వలన కలిగే అనర్థాలను గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, పోలీసులు నైపుణ్యాలను పెంపొందించుకుని, పనితీరును మెరుగు పరుచుకోవాలని అన్నారు.ఇప్పటివరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లను విజయవాడ మరియు విశాఖపట్నంలోనే ఉన్నాయని సదరు సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లను అన్ని జిల్లాలలో ఏర్పాటు చేయడం కొరకు ముఖ్యమంత్రికి కి తెలియ పరచగా అయన అంగీకరించినారని, త్వరలోనే సైబర్ పోలీస్ స్టేషన్లను అన్ని జిల్లాలలో ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.కొత్త చట్టాల గురించి అన్ని పోలీస్ స్టేషన్లో అవగాహన కార్యక్రమాలు జరిగినాయి.ఈ మధ్యకాలంలో నూజివీడు రూరల్ మండలం పల్లెరముడి గ్రామంలో ఒక మైనర్ బాలికపై జరిగిన అఘాయిత్యాన్ని పురస్కరించుకొని 48 గంటల లోపు ముద్దాయిని అరెస్టు చేసి ముద్దాయిని రిమాండ్ ఏలూరు జిల్లా పోలీస్ సిబ్బంది పంపించారని అన్నారు.

ఈ సమావేశానికి ఏలూరు రేంజ్ ఐజీ జి. వి.జి అశోక్ కుమార్, జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్, పశ్చిమగోదావరి జిల్లా ఎస్పీ అద్నాన్ నయిం అస్మి, ర్పుగోదావరి జిల్లా ఎస్పీ నరసింహారావు, కృష్ణా జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు, కాకినాడ ఎస్పీ విక్రాంత్ పాటిల్, , బి .ఆర్.అంబేద్కర్ కోనసీమ ఎస్పీ బొడ్డేపల్లి కృష్ణారావు హాజరయ్యారు.

# హాస్టల్ వార్డెన్ భర్త ఆరాచకం

**ఏలూరు :** ఏలూరులో ఓ మంచి ఉద్దేశంతో నెలకొల్పిన బాలిక వసతి ఆశ్రమంలో అక్కడే వార్డెన్ గా పని చేస్తున్న ఉద్యోగి అరాచకాలు బయటికి వచ్చాయి. సేవాశ్రమం అయిన అందులో ఓ కామాంధుడైన ఓ మహిళా వార్డెన్ భర్త బాలికల పట్ల వ్యవహరిస్తున్న తీరు విస్మయాన్ని కలిగిస్తోంది. నిందితుడి వయసు 55. మహిళా వార్డెన్ భర్తగా ఆ ఆశ్రమంలోకి ఎంటర్ అయి అందులో ఆశ్రయం పొందుతున్న బాలికలను లైంగికంగా వేధించడమే పనిగా పెట్టుకున్నాడు. తాను చెప్పినట్లు వినకపోతే బాలికలను దారుణంగా కొట్టడంతో చాలా రోజులుగా ఆ దుర్మార్గాలను తట్టుకున్న ఆ బాలికలకు ఓపిక నశించి అతని బండారం అంతా బయట పెట్టారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఏలూరు అమీనాపేటలో శ్రీస్వామిదయానంద సరస్వతి సేవాశ్రమం ఉంది. అందులో వందల మంది బాలికలు ఆశ్రయం పొందుతున్నారు. ఈ హాస్టల్‌ను నిర్వహకులు ఎలాంటి లాభాపేక్ష లేకుండా ఏర్పాటు చేశారు. హాస్టల్ వార్డెన్‌గా పని చేస్తున్న మణిశ్రీ భర్త శశికుమార్ అనే 55 ఏళ్ల వ్యక్తి బాలికలపై తరచూ అఘాయిత్యాలకు పాల్పడుతూ ఉన్నాడు ఇతను స్థానిక ఎన్ఆర్ పేటలో మణి ఫొటో స్టూడియో నడుపుతున్నాడు. ఇంకా యర్రగుంటపల్లి బీసీ హాస్టల్లో కూడా పనిచేస్తున్నాడు. కొంతకాలం క్రితమే తన రెండో భార్య మణిశ్రీని సేవాశ్రమంలో వార్డెన్‌గా చేర్చినట్లు చెబుతున్నారు.ఇలా పదుల సంఖ్యలో బాలికలను వేధించినట్టుగా బాధిత బాలికలు వాపోతున్నారు. ఆదివారం ఒక బాలికను బాపట్లకు ఫొటో షూట్ కోసమని తీసుకువెళ్లి సోమవారం రాత్రి తిరిగి తీసుకువచ్చినట్లుగా బాలికలు చెబుతున్నారు. రాత్రివేళ ఆ బాలిక తన దుస్తులను ఏడుస్తూ ఉతుక్కుంటుండగా.. తోటి బాలికలు ప్రశ్నించగా.. ఆమె ఈ విషయం చెప్పింది.

ఇలా ఆ విషయం బయటకు చెప్పిందనే కోపంతో నిందితుడు అక్కడ ఉన్న విద్యార్థినులు అందరినీ మోకాళ్లపై కూర్చోబెట్టి దారుణంగా కొట్టాడు. ఆ దారుణాలను భరిస్తూ ఉండకూడదనే మంగళవారం ఏలూరు టూటౌన్ పోలీస్‌స్టేషన్‌కు వచ్చి అందరూ కంప్లైంట్ ఇచ్చారు.బాలికలను ఒక్కొక్కరిని బయటకు తీసుకెళ్లి ఫొటో షూట్‌ల పేరుతో తమ కాళ్లుచేతులూ కట్టేసి అఘాయిత్యానికి పాల్పడతాడని బాలికలు వాపోయారు. ఆ క్రమంలో తమను కొడతాడని చెప్పారు. బాయ్‌ఫ్రెండ్స్ ఉంటే చెప్పండి వాళ్ల దగ్గరకు పంపుతా.. రూమ్‌లు కూడా ఏర్పాటు చేస్తా అని అసభ్యంగా మాట్లాడతాడని బాలికలు చెప్పారు. తాము సగం తాగిన టీ, కాఫీ లాక్కొని ఎంగిలి తాగుతూ వక్రంగా మాట్లాడతాడని అన్నారు. అయితే, పోలీసులకు ఫిర్యాదు చేసే ముందే బాధిత విద్యార్థినులు మీడియాకు కూడా జరిగినది మొత్తం చెప్పారు. అయినా పోలీసులు మాత్రం బాలికలను భయపెట్టి ఈ దారుణ సంఘటనను నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని అంటున్నారు. అయితే, ఈ ఘటనపై ఏలూరు డీఎస్పీ శ్రావణ్ కుమార్ వెంటనే స్పందించి చర్యలకు రెడీ అయ్యారు. సేవాశ్రమం వద్దకు వెళ్లి ఘటనలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. ముగ్గురు బాలికలు ఫిర్యాదు చేశారని, కేసు నమోదు చేసినట్లుగా తెలిపారు. పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసి, నిందితులపై కేసులు పెడతామని చెప్పారు. నిందితులను అదుపులోకి తీసుకునేందుకు చర్యలు చేపట్టామని ఉన్నారు.

## మద్యం పాలసీకి కేబినెట్ ఆమోదం

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఏపీ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ఉదయం 11 గంటలకు మొదలైంది. సుమారు 4 గంటల పాటు జరిగిన ఈ సమావేశంలో మంత్రులు పలు ప్రధాన అంశాలపై చర్చించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా రాష్ట్రంలో న్యూ లిక్కర్ పాలసీ నివేదికకు ఆమోదం తెలిపారు. ఇటీవలే బుడమేరు బెజవాడను ముంచెత్తిన విషయం తెలిసిందే. భవిష్యత్ లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా.. బుడమేరుకు మరమ్మతులు, లైనింగ్ పనులు చేయించేందుకు ఆమోదం కేబినెట్ ఆమోదం తెలిపింది. అలాగే రేపటి నుంచి రాష్ట్రంలో 75 అన్న క్యాంటీన్లు ప్రారంభం కానుండగా.. వాటిపై కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. గత పాలకుల హయాంలో కీలకంగా ఉన్న వాలంటీర్ల వ్యవస్థపై సుదీర్ఘంగా చర్చించింది.ఏపీలో మందుబాబులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. నాణ్యమైన మద్యం బ్రాండ్లు ఉంచాలని.. సగటు మద్యం ధర రూ.99 నుంచి అందుబాటులో ఉంచాలని రాష్ట్ర కేబినెట్ నిర్ణయించింది. ఈ మేరకు నూతన మద్యం పాలసీకి బుధవారం ఆమోదం తెలిపింది ఏపీ కేబినెట్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు కొత్త మద్యం విధానానికి ఆమోదం అందుబాటులోకి నాణ్యమైన బ్రాండ్లు, సగటు మద్యం ధర రూ.99గా నిర్ణయం భోగాపురం విమానాశ్రయానికి అల్లూరి సీతారామరాజు పేరు వాలంటీర్ వ్యవస్థపై సుదీర్ఘ చర్చ ఏపీ కేబినెట్ సమావేశానికి ముందు మంత్రి నారా లోకేష్.. ఇతర మంత్రులతో తన ఛాంబర్ లో సమావేశమయ్యారు. ఆయన నిర్వహిస్తున్న ప్రజా దర్బార్ కు మంచి స్పందన వస్తోందని, ప్రజలు తనకు ఇచ్చిన వినతులను సంబంధిత మంత్రులకు అందజేసి.. వాటిని వీలైనంత త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. అక్టోబరు 1 నుంచి కొత్త పాలసీ 2019 కంటే ముందు రాష్ట్రంలో అమలులో ఉన్న లిక్కర్ పాలసీనే తీసుకు రావాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల కంటే ఎంతో కొంత తక్కువగా మద్యం ధరలు ఉండేలా లిక్కర్ పాలసీ ఉంటుందని చెబుతున్నారు. ఏయే ప్రాంతాల్లో ఎన్ని మద్యం దుకాణాలను నోటిఫై చేయాలి, దరఖాస్తు రుసుములు, నాన్ రిఫండబుల్ ఛార్జీలు, లైసెన్సు రుసుములు ఎలా ఉండాలి? తదితర అంశాలపై ప్రతిపాదనలను గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ ఇప్పటికే అధ్యయనం చేశారు. ఇక వినియోగదారులు కోరుకునే అన్ని బ్రాండ్లూ అందుబాటులో ఉంచాలని మంత్రుల బృందం తీర్మానించింది. కేబినెట్ ఆమోదం తర్వాత?అక్టోబర్ 1 నుంచి కొత్త మద్యం పాలసీని తీసుకు రానున్నారు.గత ప్రభుత్వ హయాంలో సర్కారీ దుకాణాల పేరుతో జే బ్రాండ్ మద్యాన్ని విచ్చలవిడిగా అమ్మి సొమ్ము చేసుకున్నారని ఆరోపించారు మంత్రి కొల్లు రవీంద్ర. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని క్వాలిటీ మద్యాన్ని సరసమైన ధరలకు అందిస్తామన్నారు.క్షేత్ర స్థాయి అధ్యయనంతో పాటు సీఎం చంద్రబాబు సూచనలతో కొత్త లిక్కర్ పాలసీని రూపొందించామన్నారు మంత్రి నాదెండ్ల మనోహర్. రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చేలా.. మద్యం అమ్మకాలు ఉండబోతున్నాయన్నారు నాదెండ్ల.పక్క రాష్ట్రాల ధరలతో పోటీ పడేలా, అందరికీ అందుబాటులో ఉండేలా, లిక్కర్ పాలసీలో ప్రతిపాదనలు చేశామన్నారు మంత్రి సత్యకుమార్.క్వాలిటీకి పెద్ద పీట వేయడంతో పాటు రేట్లు కూడా మందుబాబులకు అందుబాటులో ఉండేలా కొత్త లిక్కర్ పాలసీ రూపుదిద్దుకుంది.

## ఎస్సీ, ఎస్టీలకు భారీగా ప్రోత్సహకాలు

**హైదరాబాద్ :** సొంత ఉపాధి కేంద్రం పెట్టుకోవాలనేది యువతకు కల. సాంకేతిక ప్రపంచంలో స్టార్టప్‌లు పెట్టుకోవడం ఎలాగో.. తయారీ రంగంలో సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలు అలా పెట్టుకుని సొంత కాళ్లపై నిలబడి.. మరో పది మందికి ఉపాధి కల్పించాలని పట్టుదలతో శ్రమించేవారు ఉంటారు. ఇలాంటి వారికి ప్రోత్సాహం ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ప్రత్యేకంగా ఈ సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలను ప్రోత్సహించేందుకు ప్రత్యేకంగా ఎంఎస్ఎంఈ పాలసీని ప్రకటించింది. శిల్పకళా వేదికలో జరిగిన కార్యక్రమంలో రేవంత్ రెడ్డి ఈ పాలసీని విడుదల చేసి తమ ప్రభుత్వ లక్ష్యాలను వివరించారు. తెలంగాణ ప్రభుత్వం కొత్తగా ఇరవై పారిశ్రామిక పార్కులను ఏర్పాటు చేయాలనుకుంటోంది. అందులో ఇరవై శాతం ప్లాట్లను చిన్న పరిశ్రమల కోసం రిజర్వ్ చేస్తారు. అలాగే ఔటర్ రింగ్ రోడ్.. రీజనల్ రింగ్ రోడ్ మధ్య ప్రభుత్వం పది పారిశ్రామిక పార్కులను నిర్మించబోతోంది. వీటిలో ఐదు ప్రత్యేకంగా సూక్ష్మ చిన్నతరహా పరిశ్రమల కోసమే కేటాయిస్తారు. ప్రతి పారిశ్రమిక పార్కులో మహిళలకు ఐదు శాతం.. ఎస్సీ, ఎస్టీ పారిశ్రామిక వేత్తలకు పదిహేను శాతం ప్లాట్లు రిజర్వ్ చేస్తారు. ప్రభుత్వం చిన్నతరహా పరిశ్రమలను ప్రత్యేకంగా కసరత్తు చేసి గుర్తించింది. మొత్తంగా ఆరు సమస్యలను గుర్తించింది. భూమి , మూలధనం, ముడిపదార్థాలు, శ్రామిక శక్తి, సాంకేతిక సౌలభ్యత, మార్కెట్‌తో అనుసంధానం వంటి సమస్యల వల్ల సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలకు సవాళ్లుగా ఉన్నాయని ప్రభుత్వం గుర్తించింది. ఈ సమస్యను అధిగమించడానికి కొత్త పాలసీలో దాదాపుగా నలభై ప్రతిపాదనలు చేసింది. సరసమైన ధరలకు భూమిని అందుబాటులో ఉంచడం దగ్గర నుంచి అన్ని అంశాల్లో ప్రభుత్వ పరమైన సాయం అందించాలని నిర్ణయించారు. మొత్తంగా ఎంఎస్ఎంఈలు ఎదుర్కొంటున్న సమస్యలన్నింటినీ వెన్నుదన్నుగా ఉండాలని నిర్ణయించుకున్నారు. ఇప్పటికే తెలంగాణకు పారిశ్రామిక పాలసీ ఉంది. దాన్ని టీఎస్ఐపాస్ గా పిలుస్తున్నారు. అయితే ఇది పెద్ద పరిశ్రమలకు ఎంతో ప్రయోజనకరంగా ఉన్నప్పటికీ చిన్న , సూక్ష్మ తరహా పరిశ్రమల విషయంలో ప్రయోజనకరంగా లేదు. అందుకే సీఎం రేవంత్ రెడ్డి సూచనల మేరకు ఓఓఇలకు కొత్త పాలసీ రూపొందించామని ఉన్నతాధికారి జయేష్ రంజన్ ప్రకటించారు.

## సినిమా చూపించి బ్రెయిన్ సర్జరీ

**కాకినాడ :** కాకినాడలోని గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ డాక్టర్లు ఓ పేషెంట్‌కు సినిమా చూపిస్తూ బ్రెయిన్ సర్జరీ చేశారు. ఎన్టీఆర్ నటించిన అదుర్స్ సినిమా చూపిస్తూ రోగి తెలివిలో ఉండగానే ఈ సర్జరీని పూర్తి చేశారు. ఇలాంటి ప్రక్రియను అవేక్ క్రానియోటమీ అంటారు. ఒక మహిళా రోగికి ఇలా బ్రెయిన్ ట్యూమర్‌ను డాక్టర్లు విజయవంతంగా తొలగించారు. సున్నితమైన నాడులు దెబ్బతిన కుండా చేసిన ఈ సర్జరీ ఆస్పత్రిలో ఇదే తొలిసారి అని డాక్టర్లు చెబుతున్నారు.తొండంగి మండలం ఎ.కొత్తపల్లికి చెందిన ఎ. అనంతలక్ష్మి అనే 55 ఏళ్ల రోగి తన కుడి చేయి, కుడి కాలు బలహీనతతో బాధ పడుతోంది. అనేక ప్రైవేట్ ఆసుపత్రులను సందర్శించగా.. చికిత్స ఖరీదైనది ఊరుకున్నారు. ఆమెకు తలనొప్పి, ఫిట్స్, బాడీ కుడి వైపున తిమ్మిరిగా ఉండడం కారణంగా సెప్టెంబర్ 11 న కాకినాడ ప్రభుత్వ ఆస్పత్రిలో చేరింది. దీంతో ఆమె మెదడుకు ఎడమవైపున 3.3 లీ 2.7 సెంటీమీటర్ల కణితిని డాక్టర్లు గుర్తించారు అనస్తీషియా డాక్టర్లు కొద్దిపాటి మత్తును అనంతలక్ష్మికి ఇచ్చి తెలివిలోనే ఉంచి సీనియర్ డాక్టర్లు శస్త్ర చికిత్స చేశారు. ఆమెకు సౌకర్యవంతంగా, పరధ్యానంలో ఉంచడానికి, డాక్టర్లు జూనియర్ ఎన్టీఆర్, బ్రహ్మానందం నటించిన అదుర్స్‌లోని ఆమెకు ఇష్టమైన కామెడీ సీన్లను చూపించారు. దీంతో రోగి ఆ చిత్రం చూస్తూ ఎంజాయ్ చేస్తుండగానే డాక్టర్లు ఆపరేషన్ చేశారు. ఈ ఆపరేషన్ దాదాపు రెండున్నర గంటల పాటు కొనసాగింది. ఆ ర్వాత రోగి లేచి కూర్చుని అల్పాహారం కూడా తిన్నట్లుగా డాక్టర్లు చెప్పారు. 5 రోజుల్లో ఆమె డిశ్చార్జ్ అయ్యే అవకాశం ఉంది.రోగి మేల్కొని ఉండగానే మెదడు శస్త్రచికిత్స చేస్తారు. దీనిని అవేక్ క్రానియోటమీ అని కూడా పిలుస్తారు. ఇది ప్రధానంగా మెదడు కణితులు లేదా మూర్ఛ వంటి నాడీ సంబంధిత పరిస్థితులకు చికిత్స చేయడానికి ఉపయోగిస్తారు. దృష్టి, కదలిక సహా ఇతర అన్ని పనులకు కారణమైన మెదడులోని కీలక ప్రాంతాలను దెబ్బతీయకుండా వైద్య బృందానికి సహాయం చేయడానికి శస్త్రచికిత్స సమయంలో రోగి స్పృహలో ఉండాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియలో రోగి ప్రతిస్పందనలు చూసి.. సర్జన్ సరైన ప్రాంతానికి చికిత్స చేస్తున్నామా లేదా అని నిర్ధారించుకుంటాడు. అవేక్ క్రానియోటమీ ఎప్పుడు అవసరం ఉంటుంది? కణితిని తొలగించేటప్పుడు అది మెదడులోని ఇతర సున్నిత ప్రాంతాలకు సమీపంలో ఉన్నప్పుడు ఈ పద్ధతిని వాడతారు. శస్త్రచికిత్స సమయంలో రోగితో కమ్యూనికేట్ చేయగలగడం వల్ల సర్జన్ ఈ కీలక ప్రాంతాలను గుర్తించి వాటి జోలికి పోకుండా అనవసరమైన భాగాన్ని తీసేయగలుగుతారు. ఈ విధానంలో రోగికి తేలికైన మత్తు ఇస్తారు. కానీ మెలకువగా ఉంటారు. సర్జన్ రోగిని ప్రశ్నలు అడుగుతూ ఉంటారు. కొన్ని రకాల కదలికలు చేయమని కూడా అడగవచ్చు. తద్వారా ముఖ్యమైన మెదడు భాగాలకు ఎటువంటి నష్టం జరగకుండా చూడొచ్చు. ఇలా రియల్ టైంలో సర్జరీ చేయడం ప్రమాదాలను తగ్గిస్తుంది. మరియు ప్రభావిత ప్రాంతాన్ని ఖచ్చితంగా లక్ష్యంగా చేసుకోవడంలో సర్జన్‌కి సహాయపడుతుంది.

## జానీ మాస్టర్‌పై పోక్సో కేసు

### - బీజేపీమహిళా మోర్చా ఆందోళన

**హైదరాబాద్ :** ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌పై కేసు నమోదైంది. జానీ మాస్టర్ తనపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారని, అలాగే అత్యాచారం కూడా చేశాడంటూ ఓ అసిస్టెంట్ కొరియోగ్రాఫర్ మూడు రోజుల కిందట పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. రాయదుర్గం పోలీసులు జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి, కేసును నార్సింగి పీఎస్ కు బదిలీ చేశారు. ప్రస్తుతం జానీమాస్టర్ పరారీలో ఉన్నాడు. నార్సింగ్ పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. అయితే జానీ మాస్టర్ ప్రస్తుతం లడఖ్‌లో ఉన్నట్లు సమాచారం. రంగంలోకి దిగిన పోలీసులు.. ప్రత్యేక బృందాలతో లడఖ్ బయలుదేరారు.మరోవైపు ఈ కేసులో బాధితురాలికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అలాగే బాధితురాలి స్టేట్‌మెంట్ రికార్డ్ చేశారు. అలాగే ఆమె నుంచి ఇప్పటికే సఖి, భరోసా బృందాలు తగిన వివరాలు సేకరించాయి. ఈ కేసులో మరిన్ని ఆధారాలు సేకరించేందుకు నార్సింగి పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో జానీ మాస్టర్ లడఖ్‌లో ఉన్నాడన్న సమాచారంతో పోలీసులు బృందాలు అక్కడికి బయలుదేరాయి. మరోవైపు ఈ కేసులో సంచలన విషయాలు ఒక్కొక్కటి వెలుగులోకి వస్తున్నాయి. మైనర్‌గా ఉన్నప్పటి నుంచే బాధితురాలిపై జానీ మాస్టర్ లైంగిక వేధింపులకు పాల్పడినట్లు ఆరోపణలు వస్తున్నాయి. అంతేకాదు మతం మార్చుకుని , పెళ్లి చేసుకోవాలని బెదిరింపులకు కూడా పాల్పడినట్లు వార్తలు వస్తున్నాయి.మరోవైపు జానీ మాస్టర్‌పై చర్యలకు తెలుగు సినీ ఇండస్ట్రీ స్వరం పెంచుతోంది. ఇందులో భాగంగానే బాధితురాలికి ఓ స్టార్ హీరో అండగా నిలబడ్డాడని తెలుస్తోంది. అంతేకాదు ఆమెకు మద్దతు పలుకుతూ సినిమా అవకాశాలు కల్పిస్తానని భరోసా కూడా ఇచ్చాడని సమాచారం. అలాగే ఇతర నిర్మాతలు కూడా బాధితురాలికి అవకాశాలు ఇవ్వడానికి సిద్ధమవుతున్నారని సమాచారం. కాగా ఇప్పటికే బాధితురాలి ఫిర్యాదును టాలీవుడ్ విచారణ ప్యానెల్ రికార్డు చేసింది. జానీ మాస్టర్ లైంగిక వేధింపులకు సంబంధించి తమ వద్ద ఆధారాలు ఉన్నాయని ప్యానెల్ అంటోంది. మరోవైపు జానీ మాస్టర్ కేసుకు సంబంధించి ఆందోళనలకు సిద్ధమవుతోంది బీజేపీ మహిళా మోర్చా. జానీని అరెస్ట్‌చేసి.. బాధితురాలికి న్యాయం చేయకపోతే పెద్దఎత్తున నిరసనలు చేస్తామని హెచ్చరించింది. ఇది లవ్ జిహాదే అంటోంది బీజేపీ మహిళా మోర్చా. హిందూ అమ్మాయిని ట్రాప్‌చేసి.. మతం మారాలంటూ బెదిరించిన జానీపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## ఆర్టీసీ బస్సు టైరు పేలి
# ముగ్గురు మహిళలకు గాయాలు

**సిద్దిపేట** హుస్నాబాద్ పట్టణంలోని నాగారం రోడ్డులో ఆర్టీసీ అద్దె బస్సు టైర్ పేలింది. ఈ ఘటనలో బస్సులో ప్రయాణిస్తున్న ముగ్గురు మహిళలకు గాయాలయ్యాయి. గాయాలైన మహిళలను హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బస్సు ప్రయాణికులతో హుస్నాబాద్ నుండి కరీంనగర్ కు వెళుతున్న సమయంలో ఘటన చోటుచేసుకుంది. బస్సు టైరు పేలి పెద్ద శబ్దం రావడంతో ప్రయాణికులు, చుట్టుపక్కల వారు భయాందోళనకుగురయ్యారు. నిత్యం వాహనాలతో రద్దీగా ఉండే నాగారం రోడ్డులో ఆర్టీసీ బస్సు టైర్ పేలిన సమయంలో పక్కకు వేరే వాహనాలు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఆర్టీసీ బస్సు నిర్వహణ లోపం వల్లే ప్రమాదం జరిగిందని ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రమాద విషయం తెలుసుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే ఆర్టీసీ అధికారులతో ఫోన్ లో మాట్లాడారు. ప్రమాదం జరిగిన విషయంపై ఆరా తీశారు. గాయపడ్డ మహిళలకు మెరుగైన చికిత్సను అందించాలని అధికారులను ఆదేశించారు.

## హైదరాబాద్‌లో కొనసాగుతోన్న
# గణేశ్ నిమజ్జనం





**హైదరాబాద్** హైదరాబాద్‌లో గణేశ్ నిమజ్జనం కొనసాగుతోంది.నగరంలో 11 రోజులపాటు పూజలు అందుకున్న గణనాథులు గంగమ్మ ఒడికి చేరుకునేందుకు హుస్సేన్ సాగర్ కు భారీగా తరలివస్తున్నాయి.సిటీలో దాదాపు లక్షకు పైగా గణనాథులు కొలువుదిరడంతో మంగళవారం ప్రారంభమైన నిమజ్జనంకార్యక్రమం బుధవారం కూడా కొనసాగుతోంది మరోవైపు, గణేష్ నిమజ్జనం కార్యక్రమాన్ని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి కార్యాలయం నుంచి పరిశీలిస్తున్నారు. బల్దియా కంట్రోల్ రూమ్ ద్వారా ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారు. గణేష్ నిమజ్జనం కార్యక్రమాన్ని మధ్యాహ్నంలోపు పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటున్నారు. సాంకేతిక కారణాలతో మొరాయిస్తున్న క్రేన్ల స్థానంలో తక్షణమే వేరే క్రేన్ల ఏర్పాటు చేసారు మరోవైపు అత్యాధునికమైన యంత్రాలతో హుస్సేన్ సాగర్‌ను క్లీనింగ్ ప్రక్రియ ఇప్పటికే ప్రారంభించారు. గణేష్ నిమజ్జనం నేపథ్యంలో ట్యాంక్ బండ్ చుట్టూ ట్రాఫిక్ ఆంక్షలు కొనసాగుతున్నాయి

# భర్తను కత్తెరతో పొడిచి..

**కాకినాడ :** భార్యాభర్తల మధ్య వివాదంతో.. ఓ భార్య తన భర్తను దారుణంగా హతమార్చిన ఘటన తూర్పుగోదావరి జిల్లాలో జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉండ్రాజవరం మండలంలోని రెడ్డిచెరువు గ్రామానికి చెందిన చింతలపూడి శ్రీనివాసరావు, రాణి దంపతుల మధ్య గత కొంతకాలంగా గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో మంగళవారం రాత్రి కూడా వీరి మధ్య తీవ్ర ఘర్షణ జరిగింది. దీంతో సహనం కోల్పోయిన రాణి తన భర్త గుండెలపై కత్తెరతో పొడిచింది. తీవ్రంగా గాయపడిన శ్రీనివాసరావును అతని సోదరుడు తణుకులోని జిల్లా కేంద్ర ఆస్పత్రికి తరలించాడు. అక్కడ చికిత్స పొందుతూ శ్రీనివాసరావు ప్రాణాలు కోల్పోయాడు. మృతుని సోదరుడి ఫిర్యాదు మేరకు ఉండ్రాజవరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఐపీసీ 302 సెక్షన్ కింద కేసు నమోదు చేశామని.. పూర్తిస్థాయిలో విచారిస్తున్నామని సీఐ శ్రీనివాసరావు వెల్లడించారు.

## వేలం పాటలో వినాయకుడి లడ్డుని కైవసం చేసుకున్న లండన్ చదువుతున్న తెలంగాణ అమ్మాయి



సికింద్రాబాద్ (ప్రశ్న న్యూస్) సికింద్రాబాద్ పార్సీగుట్టలో “ ఎమ్ సి ఎచ్ “ కాలనీ లో గణేష్ ఉత్సహాలు ఘనంగా జరిగాయి . అవిజ్ఞా ఫ్రెండ్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో 11 రోజుల పాటు రోజు వారి పూజలు , పలు కార్యక్రమాలు , అన్నదానం అసోసియేషన్ వారిచే అందరు మెచ్చుకొనే విదంగా ఉత్సవాలు ఆహ్లాదకర వాతావరణంలో జరిగాయి . చివరి రోజు నిమజ్జన కార్యక్రమ సందర్భంగా 11 రోజులు గణనాధుడి చేతిలో పూజలందుకున్న 20 కిలోల లడ్డుని అసోసియేషన్ వారి సారథ్యంలో వేలం పాట నిర్వహించబడింది . పదివేల రూపాయలతో ఆరంభంమైన లడ్డు వేలం పాటలో చాలామంది పాల్గొన్నారు చివరికి ఎనభై వేలతో లండన్ లో చదువుకుంటున్న కుమారి రాగిరి రుచిత గౌడ్ దక్కిచుకుంది. తాను పుట్టి పెరిగిన కాలనీ కి తన వంతుగ భగవంతుడికి ఏదైనా చేయాలని ఎప్పటినుంచో అనుకుంటున్నా నా కళ ఈ రోజు నిజమైనందుకు తానెంతో సంతోషం గా ఉన్న అని తన తోటి సన్నిహితులతో ఆమె అన్నారు . ఇక్కడ ఉన్న రుచిత గౌడ్ అన్నయ్య రాగిర్ అభినవ్ గౌడ్ కి అసోసియేషన్ వారు ఆ లడ్డుని అందచేయడం జరిగింది . ఈ సందర్భంగా అవిజ్ఞా ఫ్రెండ్స్ అసోసియేషన్ నిర్వాహకులు మాట్లాడుతు తెలుగు వారి అభిమానం వారికి ఉన్న దైవభక్తిని కొనియాడాతు ఆ అమ్మాయికి కృత్ఞతలు తెలియచేసారు.ఈ కార్యాక్రమంలోఅనంత్ ,మహేష్ , నరేందర్ , విశాల్ , వినయ్ , వెంకట్ , సందీప్ , సాయి బ్రిటిష్ , అభినవ్ గాడ్ , సాయి విలాష్ , రాహుల్ , సూర్య మహేష్ , చైతన్య , సుశాంత్ , సమంత్ , సంకర్ష , దిలీప్ , అభినవ్ శర్మ , శ్రీయ , నవ్య , అనూష , రుచిత , అక్షిత ,దీపు తదితరులు పాల్గొన్నారు.



# నాసిరకంగా ఫుట్ పాత్ పనులు

- తక్కువ సిమెంటు, ఎక్కువ డస్ట్ ఇదే అభివృద్ధి పని - మూడునాళ్ళ ముచ్చటగా ఫుట్ పాత్ ల నిర్మాణాలు
- రోడ్డు విస్తరణ కోసం వదిలిన స్థలంలో ఫుట్ పాత్ నిర్మాణాలమా.?ద- అధికారులకు తెలవదు, ప్రజాప్రతినిధులు పట్టించుకోరు





**తార్నాక (ప్రశ్న న్యూస్)** సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో ఫుట్ పాత్ పనులు పూర్తి నాసిరకంగా జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. లాలాపేట నుండి లాలాగూడ వరకు వెళ్లే రహదారి పక్కన ఫుట్ పాత్ పనులు నాణ్యత పాటించకుండా కేవలం డస్ట్ తో నిర్మించడం ఎంతవరకు సమంజసం అని గతంలో చేసిన చాలా ఫుట్ పాత్ పనులు చేసిన నెలలోనే తిరిగి మరమ్మతులకు వచ్చాయని ఇప్పుడు కూడా ఫుట్ పాత్ పనులు డస్ట్ తో చేయడం అందులో సిమెంట్ చాలా తక్కువగా కలపడం జరుగుతుందని దానితో చేసిన నెలరోజులు లోపలే తిరిగి ఊసిపోవడం జరుగుతుందని స్థానికులు మండిపడుతున్నారు. ప్రభుత్వ అభివృద్ధి పనులు అంటేనే నాసిరకానికి మొదటి స్థానంగా నిలుస్తున్నాయని నాణ్యత లోపం ఒకపక్క అయితే అధికారుల అవినీతి మరోపక్క వెక్కిరిస్తుందని కాంట్రాక్టర్లు తూతూ మంత్రంగా చేసి చేతులు దులుపుకొని అందిన కాడికి దండుకోవడమే ప్రభుత్వ పనుల అంటూ ప్రశ్నిస్తున్నారు. ఏది ఏమైనా నాసిరకంగా ఫుట్ పాత్ పనులు చేయడంపై స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదే కాకుండా ఈ ప్రాంతంలో రోడ్డు విస్తరణ ఉండగా ఫుట్ పాత్ పనులు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు. అదేవిధంగా లాలాగూడ మజీద్ దగ్గర నుండి రైల్వే బాయ్స్ హై స్కూల్ వరకు ఫుట్ పాత్ చాలా పెద్దగా ఉందని గతంలో రైల్వే అధికారులు రోడ్డు విస్తరణ కోసం వదిలిన స్థలాన్ని రోడ్డు విస్తరణ చేయకుండా అప్పటి అధికారులు నిర్లక్ష్యం చేసి దానిపై ఫుట్ పాత్ ఏర్పాటు చేశారని అంత పెద్ద ఫుట్ పాత్ అవసరం లేకున్నా దానిని అలాగే వదిలివేయడంతో రోడ్డు ఇరుకుగా మారిందని ఫుట్ పాత్ తగినంత గా ఏర్పాటు చేసి మిగతా స్థలంలో రోడ్డును ఏర్పాటు చేయాలని గతంలో స్థానికులు స్థానిక కార్పొరేటర్ దృష్టికి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన స్పందించకపోవడంతో అప్పుడే తూ తూ మంత్రంగా ఫుట్ పాత్ ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నారు అధికారులు. అయితే ఇప్పుడు ఎలాగో ఫుట్ పాత్ పనులు చేస్తున్నారు కాబట్టి రోడ్డు విస్తరణ కు వదిలిన స్థలంలో రోడ్డును ఏర్పాటు చేసి తర్వాత ఫుట్ పాత్ నిర్మాణం చేస్తే బాగుంటుందని స్థానికులు వాహనాదారులు అధికారులకు సూచిస్తున్నారు.

# క్యూకాంప్లెక్స్ పరిశీలించిన ఈఓ పెద్ది రాజు





శ్రీశైలం(ప్రశ్న న్యూస్) పరిపాలనాంశాల పరిశీలనలో భాగంగా కార్యనిర్వహణాధికారి డి. పెద్దిరాజ క్యూకాంప్లెక్సును సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ వారాంతపు రోజులలో భక్తులరద్దీ అనుసరించి అవసరం మేరకు క్యూకాంప్లెక్సులోని డీ- బ్లాకును కూడా వినియోగించుకోవాలని క్యూకాంప్లెక్సు అధికారులను సూచించారు. ఇందుకు అనుగుణంగా దర్శనానికి వేచివున్న భక్తులు క్యూకాంప్లెక్సులో కూర్చునేందుకు వీలుగా వెంటనే తగు ఏర్పాట్లు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సాధారణంగా క్యూకాంప్లెక్సులోని డి-బ్లాకు మహాశివరాత్రిబ్రహ్మోత్సవాలు, ఉగాది మహోత్సవాలు, కార్తీక మాసోత్సవాలలో వినియోగించడం జరుగుతోంది. ఈ డి - బ్లాకులో మొత్తం నాలుగు కంపార్టుమెంట్లు ఏర్పాట్లు చేయబడ్డాయి. కాగా క్యూకాంప్లెక్సులోని ఎ బ్లాకులో నాలుగు కంపార్టుమెంట్లు, బి బ్లాకులో అయిదు కంపార్టుమెంట్లు, సి- బ్లాకులో నాలుగు కంపార్టుమెంట్లు అందుబాటులో ఉన్నాయి. ఇంకా మాట్లాడుతూ క్యూ కాంప్లెక్సులో మరిన్ని శౌచాలయాల ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా క్యూకాంప్లెక్సుకు ఎదురుగా భక్తుల ప్రవేశమార్గానికి ఎడమవైపున గల గదులలో (గతంలో కొబ్బరికాయలను విక్రయించిన గదులు) సామాన్లు భద్రపరచుకునే గదులను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఈ సముదాయంలోని ఒక గదిలో బేబీ ఫీడింగ్ రూమును ఏర్పాటు చేయాలని కూడా ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఇంకా మాట్లాడుతూ భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పించేందుకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కూడా అధికారులను సూచించారు.క్యూలైన్లలో ఎలాంటి తొక్కిసలాటలు జరగకుండా నిరంతరం తగు జాగ్రత్తలు చేపడుతుండాలన్నారు. ముఖ్యంగా క్యూకాంప్లెక్సులో దర్శనానికి వేచివుండే భక్తులకు మంచినీరు, అల్పాహారం అందజేస్తుండాలన్నారు. ఈ పరిశీలనలో ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు వి. రామకృష్ణ, క్యూకాంప్లెక్సు విభాగం సహాయ కార్యనిర్వహణాధికారి ఐ.ఎన్.వి.మోహన్, పర్యవేక్షకులు టి. హిమబిందు, సంబంధిత అసిస్టెంట్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

# వరదల్లో సర్వం... కోల్పోయాం ఆదుకోండి

- 31వ రోజు మంత్రి నారా లోకేష్ ప్రజాదర్బార్ కు విన్నపాల వెల్లువ..- ప్రతి ఒక్కరికి అండగా ఉంటామని మంత్రి భరోసా



**అమరావతి:** ఉండవల్లిలోని నివాసంలో విద్య, ఐటీ ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ నిర్వహిస్తున్న ప్రజాదర్బార్, కు విన్నపాలు వెల్లువెత్తాయి. మంగళగిరి నియోజకవర్గంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు తరలివచ్చారు. మంత్రి నారా లోకేష్ ను స్వయంగా కలిసి తమ సమస్యలను విన్నవించారు. 31వ రోజు ప్రజాదర్బార్ లో ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించిన మంత్రి.. వారి నుంచి విజ్ఞప్తులను స్వీకరించారు. ప్రతి ఒక్కరికి అండగా ఉంటామని, సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు.మంగళగిరి నియోజకవర్గం నుంచి వచ్చిన విజ్ఞప్తులు ఇటీవల సంభవించిన వరదలకు తమ ఇళ్లు పూర్తిగా నీటమునిగాయని, ఇంట్లోని వస్తువులు, ఎలక్ట్రానిక్ పరికరాలు ధ్వంసమయ్యాయని ఉండవల్లికి చెందిన సీహెచ్ శ్రీనివాస్, ఏ.సుబ్రహ్మణ్యం, ఎన్.వెంకట్రావు, సైదులు మంత్రి నారా లోకేష్ ను కలిసి ఆవేదన వ్యక్తం చేశారు. నష్ట పరిహారం అందించడంతో పాటు ఎలక్ట్రానిక్ వస్తువుల మరమ్మతుల కోసం విజయవాడ లో మాదిరిగా గుంటూరు జిల్లాలోనూ ఉచిత సర్వీస్ సెంటర్ ఏర్పాటుచేయాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. ఆభరణాల తయారీ కోసం తాము ఇచ్చిన 630 గ్రాముల బంగారాన్ని మంగళగిరిలో పనిచేసే పశ్చిమ బెంగాల్ కు చెందిన గోబెడ్ అనే వ్యక్తి అపహరించాడని, బంగారంతో పశ్చిమ బెంగాల్ కు పారిపోయిన అతడిని అరెస్ట్ చేసి తమ బంగారాన్ని అప్పగించేలా తగిన చర్యలు తీసుకుని మంగళగిరికి చెందిన భువనగిరి బి.రవికుమార్, పి. కిరణ్, జి. నాగసాయి మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.దివ్యాంగురాలైన తాను అనారోగ్యంతో బాధపడుతున్నానని, ఓపెన్ హార్ట్ సర్జరీ కోసం ఆర్థికసాయం చేసి ఆదుకోవాలని తాడేపల్లికి చెందిన వనమా అమ్మలు మంత్రి నారా లోకేష్ కలిసి విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన సాయం అందిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.మంగళగిరి ఆటోనగర్ లో తమ కుటుంబానికి చెందిన 5 సెంట్ల స్థలాన్ని పఠాన్ ఆలీ బాష, పఠాన్ అశోక్ అన్యాక్రాంతం చేశారని, విచారించి తగిన న్యాయం చేయాలని మసీద్ దరియాబి మంత్రి నారా లోకేష్ ను కలిసి కన్నీటిపర్యంతమయ్యారు. కుమార్తె వివాహం కోసం తమ స్థలం రిజిస్ట్రేషన్ పత్రాలను అప్పటి ఆటోనగర్ ప్రెసిడెంట్ ఆలీ బాష వద్ద తనఖా పెట్టి లక్ష రూపాయలు అప్పు తీసుకున్నాం. అనంతరం అప్పు చెల్లించి తమ పత్రాలను తిరిగివ్వాలని కోరాం. ఫోర్జరీ సంతకాలతో తమ స్థలాన్ని ఇతరులకు విక్రయించి ఆలీ బాష, పఠాన్ అశోక్ అన్యాయం చేశారు. దోషులను శిక్షించి తమ స్థలాన్ని అప్పగించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు. తన వద్ద అప్పుగా తీసుకున్న రూ.17 లక్షలను తిరిగి చెల్లించకుండా.. వైసీపీ నేత దేవినేని అవినాష్ అండతో బెదిరిస్తున్నారని ఉండవల్లికి చెందిన కూనపురెడ్డి రమేష్ మంత్రి నారా లోకేష్ ను కలిసి ఫిర్యాదు చేశారు. విజయవాడకు చెందిన బీవీ సుబ్బారెడ్డి తన వద్ద రూ.17 లక్షలు అప్పుగా తీసుకున్నారని, దేవినేని అవినాష్ అనుచరులతో కలిసి తనవద్ద ఉన్న ప్రామిసరి నోట్లను, చెక్కులను బలవంతంగా లాక్కున్నారని వాపోయారు. పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం లేదన్నారు. విచారించి తగిన న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. మంగళగిరి ఇస్లాంపేటలో నివాసముండే తమకు సొంత ఇంటి స్థలం ఉందని, శాశ్వత ఇల్లు నిర్మించుకునేందుకు తగిన ఆర్థికసాయం చేయాలని షేక్ అన్వర్ విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

## రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన విజ్ఞప్తులు

విజయవాడలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తమ ఇల్లు నీటమునిగిందని, ఇంట్లోని సామాగ్రి మొత్తం వరదల్లో కొట్టుకుపోయాయని, తగిన పరిహారం అందించి ఆదుకోవాలని వి.వరలక్ష్మి మంత్రి నారా లోకేష్ ను కలిసి కన్నీటిపర్యంతమయ్యారు. పరిశీలించి తగిన పరిహారం అందజేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. డిగ్రీ చదివిన తనకు ఉద్యోగ అవకాశం కల్పించి ఆదుకోవాలని తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గం దేచర్లకు చెందిన వెలగాల వెంకటేష్ విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు. అద్దె ఇంట్లో జీవనం సాగిస్తున్న తమకు శాశ్వత గృహం మంజూరు చేసి ఆదుకోవాలని విజయవాడకు చెందిన పైడ వాణి విన్నవించారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

## శ్రీశైలం పోలీస్ స్టేషన్ పరిధిలో నాటుసారా పట్టివేత




శ్రీశైలం(ప్రశ్న న్యూస్) శ్రీశైలం గ్రామం మండలంలోని ముఖద్వారం వద్ద రాబడిన సమాచారం మేరకు సుండిపెంట కు చెందిన ఒక వ్యక్తి ని శ్రీశైలం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ రావు మరియు వారి సిబ్బంది రఘునాథుడు, బాలకృష్ణ, సుంకన్న, మహేష్, నారాయణ, శంకర్, నాను నాయక్ పట్టుకొని అతనిని అరెస్టు చేసి, ఆతని వద్ద ఉన్న 20 లీటర్లు నాటు సారాయి ఒక వాహనం లను స్వాదీన%శీ% చేసుకొని ఆతని పై కేసు సమోదు చేసి రిమాండ్ చేయడమైనది.

## వెంకటాపురం మండలం సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా చెన్నం మోహన్ నియామకం



వాజేడు (ప్రశ్న న్యూస్ ) వెంకటాపురంమండలం సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా చెన్నం మోహన్ ను రాష్ట్ర పంచాయతీరాజ్, శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు సీతక్కఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆదేశాల మేరకు వెంకటాపురంమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు ఆధ్వర్యంలో చెన్నం మోహన్ను నియమించారు.

## ఉప్పల్'లో లక్ష యాభై రెండు వేల ఒక్క రూపాయి పలికిన గణపతి లడ్డు ప్రసాదం

వేలం పాటలో దక్కించుకున్న పాలడుగు సంతోష్ గుప్త

కాలనీ వాసులు అందరికీ గణనాథుడి ఆశీస్సులు ఉండాలన్న సంతోష్



ఉప్పల్ (ప్రశ్న న్యూస్) మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని ఉప్పల్ రింగ్ రోడ్డు వద్ద గల రాఘవేంద్ర నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ గణేష్ లడ్డు ప్రసాదాన్ని పాలడుగు సంతోష్ గుప్త దక్కించుకున్నారు. ఈ మేరకు లక్ష యాభై రెండు వేల ఒక్క రూపాయికి ఆయన వేలం పాడారు. నవరాత్రులు భక్తి శ్రద్ధలతో వినాయకుడికి పూజలు చేశామని , లడ్డు ప్రసాదం తాము దక్కించుకోవడం అదృష్టంగా భావిస్తున్నట్లు రాఘవేంద్ర నగర్ కాలనీ గణేష్ కమిటీ ప్రధాన కార్యదర్శి సంతోష్ అన్నారు. అలాగే గణేషుడి అనుగ్రహంతో కాలనీ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన అన్నారు. అలాగే నోట్లతో వేసిన దండను 25 వేల రూపాయలకు బొంగు విజయలక్ష్మి గౌడ్, గణపతికి వేసిన వస్త్రం మంచాల రాజేంద్రప్రసాద్ గుప్త, ప్రణీత్ గుప్తా కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ నూతన అధ్యక్షుడు బందరం రాజ్ కుమార్ గౌడ్ , జనరల్ సెక్రెటరీ పాలడుగు సంపత్ గుప్తా, ట్రెజరర్ రేణికుంట కిరణ్ కుమార్ గుప్త, వైస్ ప్రెసిడెంట్ లింగాల అనిల్ కుమార్ గౌడ్ , గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు సముద్రాల నవీన్ కుమార్ గుప్త , భాస్కర్ రెడ్డి, అరవింద్ గౌడ్, బీ.నవీన్ ,రాము, ప్రవీణ్ కుమార్ గుప్త కాలనీ పెద్దలు ,మహిళలు, పిల్లలు, యూత్ వింగ్, ఆ గణపతి ఊరేగింపులో పాల్గొన్నారు.

## బాలిక విద్యాలయాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి

**నాగార్జునసాగర్** తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలో గల కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని పరిశీలించిన నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయ వీర్ రెడ్డి.. అనంతరం పాఠశాల విద్యార్థులతో కలిసి భోజనం చేసి వారి సమస్యల గురించి అడిగిన ఎమ్మెల్యే... ఈ సందర్భంగా మండల కేంద్రంలోని నూతనంగా నిర్మిస్తున్న కేజీబీవీ పాఠశాల నూతన భవన నిర్మాణాన్ని విద్యాశాఖ అధికారులు, స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు.. ఈ సందర్భంగా భవన నిర్మాణ పనుల గురించి సంబంధిత ఆఇ తో ఫోన్లో మాట్లాడి పాఠశాల భవనాన్ని వచ్చే నెల రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు.. అదేవిధంగా నిర్మాణానికి సంబంధించిన పనులను సంబంధిత ఏఈ నిరంతరం పర్యవేక్షించేలా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు..

## నిమజ్జనానికి వెళితే ...ఇంట్లో దొంగలు పడ్డారు

**నిజామాబాద్** తమ పిల్లలతో కలిసి దంపతులు వినాయకుడి నిమజ్జన ఉత్సవానికి వెళ్లారు.ఇది గమనించిన దొంగలు రాత్రి పది గంటలకే ఇంటి తాళం పగలగొట్టి చోరీకి పాల్పడ్డ ఘటన నిజామాబాద్ జిల్లా కమ్మర్ పల్లి లో చోటుచేసుకుంది.

కమ్మర్ పల్లికి చెందిన ఉట్నూరు శ్రీకాంత్ ఇంట్లో నిన్న రాత్రి దొంగ లు తాళం వేసిన ఇంటిని గొల్లం పగలగొట్టి చోరికి పాల్పడ్డారు. ఇంట్లోకి చొరబడి బీరువాను పగలగొట్టి రెండు తులాల బంగారు ఆభరణాలతోపాటు 30 వేల రూపాయల నగదును దోచుకెళ్లారు. శ్రీకాంత్ రోహిణి దంపతులు ఇంటికి వచ్చి చూసరికి తాళం పగలగొట్టి ఉండడంతో దొంగతనం జరిగినట్లు గుర్తించారు. వెంటనే బాధితులు లబోదిబోమంటూ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## అటో, కారు ఢీ.. విద్యార్థి మృతి

**భద్రాద్రి కొత్తగూడెం** ములకలపల్లి మండలం సీతారాంపురం గ్రామ శివారులో పూసగూడెం వెళు న్న స్కూల్ పిల్లల ఆటోను ములకలపల్లి వైపు నుండి పాల్వంచకు వెళ్తున్న కారు బలంగా ఢీ కొట్టింది. ఘటనలో ఆటో డ్రైవర్ తో సహా ఏడుగురు పిల్లలకు తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే స్థానికులు 108 కు సమాచారం ఇచ్చి పాల్వంచ ఏరియా హాస్పిటల్ కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పూసగూడెం పంచాయతీలో ఎలక్ట్రీషన్ గా పనిచేస్తున్న రచ్చ ఉపేందర్ కుమారుడు జశ్వంత్ (12) మృతి చెందాడు. ఆటో డ్రైవర్ తో సహా మిగతా ఆరుగురు పిల్లలకు సీరియస్ గా ఉన్నట్లు సమాచారం..మిగతావారి వివరాలు తెలియాల్సి ఉంది.



# కన్నడ చిత్రంలోనూ..
# వేధింపులు
## నటి నీతూశెట్టి ఆరోపణలతో కలకలం

మలయాళ చిత్ర పరిశ్రమలో మహిళలు ఎదుర్కొంటున్న వేధింపుల గురించి జస్టిస్ హేమ కమిటీ రూపొందించిన రిపోర్ట్ ఇప్పుడు అన్ని భాషల్లోనూ కలకలం రేపుతోంది.

ఈనేపథ్యంలోనే కన్నడ చిత్ర పరిశ్రమలోనూ ఇలాంటి పరిస్థితులే ఉన్నాయని నటి నీతూశెట్టి షాకింగ్ ఆరోపణలు చేశారు. తాజాగా ఓ జాతీయ మీడియాతో మాట్లాడిన ఆమె కొన్ని కీలక విషయాలు బయటపెట్టారు. కన్నడ చిత్రపరిశ్రమలోనూ మహిళలు వేధింపులు ఎదుర్కొన్న సందర్భాలు ఉన్నాయి. వాటిని బయటకు రానివ్వరు. గతంలో ఒక నిర్మాత నాతో ఇబ్బందికరంగా ప్రవర్తించాడు. సినిమా చర్చలో భాగంగా ఆయన్ని కలిశాను. సినిమా గురించి పక్కన పెట్టి హాలీడే కోసం తనతో గోవాకు రమ్మని పిలిచాడు అని నీతూశెట్టి ఆరోపించారు. 'కన్నడ చిత్ర పరిశ్రమలో నటించిన ఏ నటినైనా అడగండి. వాళ్ల దగ్గర చెప్పడానికి తప్పకుండా ఒక వేధింపుల కథ ఉంటుంది' అని మరో నటి ఆరోపించారు. అయితే తాను ఎవరి వల్ల ఇబ్బందులు ఎదుర్కొన్నది చెప్పాలనుకోవడం లేదన్నారు. జస్టిస్ హేమ కమిటీ వంటి కమిటీలు అన్నిచోట్లా ఉండాలని, అప్పుడే ఎన్నో విషయాలు వెలుగులోకి వస్తాయని ఆమె వివరించారు. దాదాపు ఏడేళ్లపాటు శ్రమించి జస్టిస్ హేమ కమిటీ ఈ నివేదికను సిద్ధం చేసింది. మలయాళ సినీ పరిశ్రమలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు, వర్కింగ్ కండిషన్లు, రెమ్యూనరేషన్, సాంకేతిక రంగంలో మహిళల భాగస్వామ్యం తదితర అంశాలను అధ్యయనం చేసిన కమిటీ.. కాస్టింగ్ కౌచ్ మొదలు వివక్ష వరకు మాలీవుడ్‌లో మహిళలు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంది. ఈ నివేదికలో వెల్లడించిన పలు అంశాలు అంతటా తీవ్ర చర్చకు దారి తీశాయి.

ఈనేపథ్యంలోనే నటీమణులకు ఎలాంటి సమస్యలు ఉన్నాయనే అంశాలు తెలుసుకోవడంపై పలు చిత్ర పరిశ్రమలు దృష్టిపెట్టాయి. ఇటీవల కర్ణాటక ఫిల్మ్ ఛాంబర్ ఆ పరిశ్రమకు చెందిన తారలతో సమావేశం నిర్వహించి వారికి ఎలాంటి పరిస్థితులు ఉన్నాయనే విషయాన్ని అడిగి తెలుసుకుంది.

# దేవరలో ఆయుధపూజ సాంగ్




గ్లోబర్ స్టార్ జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న చిత్రం దేవర కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం రెండు పార్టులుగా రానుండగా.. దేవర పార్ట్ 1 సెప్టెంబర్ 27న థియేటర్లలో ప్రపంచవ్యాప్తంగా తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కాబోతుంది.విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో మ్యూజిక్ ప్రమోషన్స్‌లో భాగంగా విడుదల చేసిన ఫియర్ సాంగ్, చుట్టమల్లె పాటలు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. ఇక సినిమాకే హైలెట్‌గా నిలువబోయే ఆయుధ పూజ సాంగ్ లుక్ విడుదల చేశారు. ఈ ఆయుధ పూజ సాంగ్‌ను గురువారం ఉదయం 11:07 గంటలకు లాంచ్ చేస్తున్నట్టు ప్రకటించారు.

తారక్ దేవరగా ఆయుధాలతో పోరాటం నేపథ్యంలో పాట ఉండబోతున్నట్టు హింట్ ఇస్తున్నాడు కొరటాల శివ. దేవర ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్న తారక్ టీం చెన్నైలో సందడి చేసింది. రిలీజ్ వరకు ఏదో ప్రమోషనల్ ఈవెంట్స్ ప్లాన్‌తో అభిమానులను ఫుల్ ఖుషీ చేయాలని తారక్ ఫిక్సయినట్టు అర్థమవుతోంది. ఈ చిత్రంతో బాలీవుడ్ భామ జాన్వీకపూర్ టాలీవుడ్ ఎంట్రీ ఇస్తోంది. దేవరలో బాలీవుడ్ స్టార్ యాక్టర్ సైఫ్ అలీఖాన్, ప్రకాశ్ రాజ్ కీలక పాత్రల్లో నటిస్తుండగా.. మలయాళ యాక్టర్ టామ్ ఛాకో, శ్రీకాంత్, మురళీ శర్మ, హిమజ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు.

## పూనం కౌర్ ఆరోపణలపై
# ఫిలిం చాంబర్ స్పదంన
### - నేరుగా లేదా..మెయల్ ద్వారా ఫిర్యాదు చేయాలని సూచన




గత రెండు రోజులుగా జానీ మాస్టర్ వివాదం రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ హాట్ టాపిక్‌గా మారింది. టాలీవుడ్ లైంగిక వేధింపుల పరిష్కార ప్యానెల్ విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి జానీ మాస్టర్ మీద ఆరోపణలు రాగానే వివాదం తేలే వరకు అతన్ని డాన్సర్ అసోసియేషన్ అధ్యక్ష పదవి నుంచి తప్పించాలని ఫెడరేషన్‌ను ఆదేశించామని అన్నారు. తాజాగా.. ఫిలిం ఛాంబర్ సెక్రటరీ దామోదర్ ప్రసాద్ మాట్లాడుతూ.. మహిళల భద్రత విషయంలో టాలీవుడ్ మిగతా చిత్ర పరిశ్రమల కంటే ఎంతో ముందుందని, వర్క్ ప్లేస్ లో అమ్మాయిలకు వేధింపులు ఉంటే ఖచ్చితంగా ఎంత పెద్దవారినైనా మేము విచారిస్తాం అన్నారు. పూనమ్ కౌర్ కమిటీలో రిపోర్ట్ చేయకుండా.. సోషల్ మీడియాలో పోస్టులు పెడితే ఉపయోగం లేదని, వచ్చి ఫిర్యాదు చేయాలన్నారు. ఎవరికి ఎంత ఇన్ ఫ్లూయెన్స్ ఉన్నా.. కమిటీ విచారణ మాత్రం న్యాయబద్ధంగా జరుగుతుందన్నారు. ప్రభుత్వ తరపునుంచి గైడ్ లైన్స్ వస్తే కమిటీకి మరింత బలం చేకూరుతుందన్నారు. ఇదిలాఉండగా.. లైంగిక వేధింపులు ఎదుర్కొన్న వారు,ఎదుర్కొంటున్న వారు టీఎఫ్‌సీసీకి ఎనీ టైం ఫిర్యాదు చేయాలని ఒక ప్రకటనలో పేర్కొంది. హైదరాబాద్ తెలుగు ఫిల్మ్ చాంబర్ ఆఫ్ కామర్స్ ఆఫీసు వద్ద ఉదయం 6గంటల నుండి రాత్రి 8 గంటల వరకు కంప్లైంట్ బాక్స్ అందుబాటులో ఉంటుందని పేర్కొంది. తెలుగు ఫిల్మ్ చాంబర్ ఆఫ్ కామర్స్, డి.రామానాయుడు బిల్డింగ్ కాంప్లెక్స్, ఫిల్మ్‌నగర్, జూబ్లీహిల్స్, హైదరాబాద్ - 500096 చిరునామాకు పోస్టుద్వారా అయినా ఫిర్యాదు చేయవచ్చని తెలిపింది. ఫోన్ నంబరు : 98499 72280కు ఫిర్యాదు ఇవ్వొచ్చని విజ్ఞప్తి చేసింది.

## తెలుగు మూవీతో
# కరీనా ఎంట్రీ ?



సినీ పరిశ్రమలో దాదాపు 25 ఏళ్లు పూర్తి చేసుకున్నారు నటి కరీనా కపూర్ .కెరీర్ ఆరంభం నుంచి బాలీవుడ్‌లోనే ఉన్న ఆమె ప్రస్తుతం దక్షిణాది సినిమాల్లోనూ నటించేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. ఈ క్రమంలోనే ఆమె ఓ భారీ ప్రాజెక్ట్ కోసం సంతకం చేసినట్లు వార్తలు వస్తున్నాయి. భారతీయ చిత్ర పరిశ్రమలో మునుపెన్నడూ లేనివిధంగా అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతోన్న ఓ ప్రతిష్టాత్మక మూవీలో కరీనాకపూర్ భాగమయ్యారంటూ బీటౌన్‌లో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఈనేపథ్యంలోనే ప్రభాస్ 'స్పిరిట్' , మహేశ్ బాబు, రాజమౌళి ప్రాజెక్టులు తెరపైకి వచ్చాయి. ఆ రెండు చిత్రాల్లో ఒక దాని కోసం ఆమె సైన్ చేశారని టాక్. ప్రభాస్ హీరోగా సందీప్ రెడ్డి వంగా తెరకెక్కించనున్న భారీ ప్రాజెక్ట్ 'స్పిరిట్'. సుమారు రూ.500 కోట్ల భారీ బ్జడెట్‌తో యాక్షన్ డ్రామాగా సిద్ధం కానుంది. ప్రభాస్ తొలిసారి పోలీస్ పాత్రలో అలరించనున్నారు. ఈ ఏడాది చివరిలో ఈ సినిమా షూటింగ్ మొదలుపెట్టే అవకాశం ఉంది. 2026లో విడుదల కానుంది. ప్రస్తుతం దీని ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నట్లు సమాచారం. ఈ సినిమాలో హీరోయిన్‌గా కరీనాకపూర్ కనిపించనున్నారని.. విలన్‌గా ఆమె భర్త, నటుడు సైఫ్ అలీఖాన్ నటించనున్నారని నెట్టింట వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఈమేరకు చర్చలు జరిగాయని సమాచారం. దీనిపై చిత్రబృందం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. మహేశ్‌బాబు కథానాయకుడిగా ఎస్.ఎస్.రాజమౌళి దర్శకత్వంలో ఓ యాక్షన్ అడ్వెంచర్ మూవీ పట్టాలెక్కనున్న సంగతి తెలిసిందే. భారీ బ్జడెట్‌తో ప్రతిష్టాత్మకంగా దీనిని సిద్ధం చేయనున్నారు. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. త్వరలోనే ఇది సెట్స్ పైకి వెళ్లనుంది. 'గరుడ' అనే టైటిల్ ప్రచారంలో ఉంది. ఈ చిత్రంలో కరీనాకపూర్ నటించనున్నారని.. ఇప్పటికే చిత్రబృందం ఆమెను సంప్రదించినట్లు వార్తలు వస్తున్నాయి. రాజమౌళి సినిమా కావడంతో కరీనా కూడా వెంటనే ఓకే చెప్పారని టాక్. ఈ వార్తలపై నటి టీమ్ నుంచి ఏ విధమైన స్పందన రాలేదు.

# యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌గా మ్యాడ్



సంగీత్ శోభన్, నార్నే నితిన్, రామ్ నితిన్ లీడ్ రోల్స్‌లో నటించిన చిత్రం మ్యాడ్ యూత్ ఫుల్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన ఈ మూవీకి సీక్వెల్ మ్యాడ్ స్క్వేర్ వస్తుందని తెలిసిందే. మేకర్స్ ముందుగా ప్రకటించిన ప్రకారం ఫస్ట్ లుక్ విడుదల చేశారు. ఫస్ట్ లుక్‌లో సంగీత్ శోభన్, నార్నే నితిన్, రామ్ నితిన్ చొక్కా, లుంగీలో స్టైలిష్‌గా కనిపిస్తూ..బాయ్స్ మ్యాడ్ మ్యాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో తిరిగొస్తున్నట్టు ఫస్ట్ లుక్ చెప్పకనే చెబుతోంది. ఈ మూవీ ఫస్ట్ సింగిల్‌ను ఈనెల 20న విడుదల చేస్తున్నట్టు తెలియజేశారు. సీక్వెల్‌కు కూడా కల్యాణ్ శంకర్ దర్శకత్వం వహిస్తుండటంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. ఫస్ట్ పార్టులోశ్రీగౌరి ప్రియా రెడ్డి, అనంతికా సనిల్‌కుమార్, గోపికా ఉద్యన్ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటించగా.. మరి సీక్వెల్‌లో ఎవరెవరు సందడి చేయబోతున్నారనేది ప్రస్తుతానికి సస్పెన్స్ నెలకొంది. ఈ చిత్రాన్ని నాగవంశీ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్, ఫార్చూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై హారికా సూర్యదేవర, సాయి సౌజన్య సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్ అందిస్తున్నాడు.

# తమిళనాట దేవర ప్రమోషన్



'దేవర' సినిమాకు పని చేసిన వారిన కష్టాన్ని ఎప్పటికీ మర్చిపోనని ఎన్టీఆర్ అన్నారు. ఆ చిత్రం అందరికీ ప్రత్యేకమేనని పేర్కొన్నారు. చెన్నైలో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడారు. 'చెన్నై నాకెంతో ప్రత్యేకం. బాల్యంలో కూచిపూడి నృత్యం ఇక్కడే నేర్చుకున్నా. 'దేవర'కు మూలస్తంభాలైన దర్శకుడు, సినిమాటోగ్రాఫర్ తదితరులతో వేదిక పంచుకోవడం సంతోషంగా ఉంది. ఈ సినిమాలో జాన్వీ కపూర్ అద్భుతంగా నటించారని పేర్కొన్నారు. మన భాషలు వేరు కావొచ్చు. కానీ, మనందరినీ ఒక్కటిగా చేసేది సినిమా. కోలీవుడ్, టాలీవుడ్, శాండిల్‌వుడ్ అనేవి పేరుకు మాత్రమే. ప్రేక్షకులంతా ఒక్కటేనని బాక్సాఫీసు వద్ద ఎన్నో సినిమాలు నిరూపించాయి. తెలుగు సినిమా పరిశ్రమకు తొలి అడుగు చెన్నైలోనే పడింది. సినిమా ప్రమోషన్స్‌కు ఈ నగరం కూడా కీలకంగా మారిందని అన్నారు. వెట్రిమారన్ సర్.. తమిళ్‌లోనైనా నాతో ఒక సినిమా చేయండి. మేం దాన్ని తెలుగులో డబ్ చేసుకుంటాం' అని దర్శకుడిపై అభిమానాన్ని చాటుకున్నారు ఎన్టీఆర్. 'ఎన్టీఆర్ 30' (దేవర) సినిమాకి అనిరుధ్ పని చేయాలంటూ ఎన్టీఆర్ ఫ్యాన్స్ ట్విటర్‌లో హ్యాష్‌ట్యాగ్ క్రియేట్ చేసి, ట్రెండింగ్‌లో నిలిపారు. ఆ తర్వాత కొరటాల శివ నన్ను కలిసి, బేసిక్ ఐడియా చెప్పారు.

## కమీషనర్ ఆమ్రపాలి పేరుతో

# కలెక్షన్ దందా.?

"హైదరాబాద్ ను అంతర్జాతీయ నగరంగా తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి కలలకు తూట్లు పొడుస్తూ జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ లోని కొందరు అవినీతి అధికారులు అక్రమ వసూలు ధ్యేయంగా టౌన్ ప్లానింగ్ లో చక్రం తెంపుతున్నారు.అమ్రపాలి ఐఏఎస్ కాదు కలెక్షన్ క్వీన్ అంటున్న సర్కిల్ 17 ఏసిపి సయుద్దిన్. లియాకత్ మర్డర్ కేసులో సీజ్ చేసిన మెరీడియన్ హెూటల్కు టౌన్ ప్లానింగ్ సర్కిల్ 17 ఏసిపి సయుద్దిన్ అనధికారికంగా పూర్తి అండదండలు అందిస్తున్నాడు. హైడ్రాకు కమిషనర్ గా రంగనాథ్ వచ్చి రాగానే అక్రమ నిర్మాణాలను కూల్చడం మొదలుపెట్టాడు కానీ జిహెచ్ఎంసి కమిషనర్ గా ఆమ్రపాలి అక్రమ నిర్మాణాలు ఎన్ని కూల్చింది అంటూ మీడియాను ఎదురు ప్రశ్నిస్తున్న సర్కిల్ 17 ఏసిపి సయుద్దిన్. అమ్రపాలి కూల్చదు మమ్మల్ని కూల్చనివ్వదు అక్రమ వసూళ్లలో వాటాలు మాత్రం సమానంగా అనధికారికంగా పంపించాలి అంటున్న సర్కిల్ 17 ఏసిపి సయుద్దిన్. పంజాగుట్ట చౌరస్తా లోని మెరీడియన్ హెూటల్ ను ఓ బంగారు బాతులా మార్చుకున్న సర్కిల్ 17 ఏసిపి సయుద్దిన్.అక్రమ నిర్మాణాలకు అడ్డాగా ఖైరతాబాద్ జోన్ తయారవుతున్న పట్టించుకోకుండా కళ్ళు మూసుకున్న ఖైరతాబాద్ జోనల్ కమీషనర్ అనురాగ్ జయంతి. సర్కిల్ 17 ఏసిపి సయుద్దిన్ కు జిహెచ్ఎంసిలో అనధికారికంగా సహకరిస్తున్న ఆ ఉన్నతాధికారి ఎవరు.? పంజాగుట్ట చౌరస్తాలో ప్రధాన రహదారిపై జిహెచ్ఎంసి నీయమ నిబంధనలను పాత రేసి మరీ అక్రమ నిర్మాణం చేపడుతున్న మెరీడియన్ హెూటల్ ను కూల్చే దమ్ము జిహెచ్ఎంసి కి ఉందా.?"



**హైదరాబాద్(ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ నగరాన్ని ప్రపంచ పటంలో నెంబర్ వన్ గా చూడాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశయాలను జిహెచ్ఎంసి లోని టౌన్ ప్లానింగ్ చట్టాలకు తూట్లు పొడుస్తూ నగరం నడిబొడ్డున వున్న పంజాగుట్ట చౌరస్తాలో మెరీడియన్ హెూటల్ పై రెండంతస్తుల అక్రమ నిర్మాణం జరుగుతున్న కన్నెత్తి చూడని టౌన్ ప్లానింగ్ అధికారులు సహజంగా పంజాగుట్ట ప్రాంతం.విఐపి, వివిఐపి లు నిత్యం సంచరించే ప్రాంతంగా అందరికీ సుపరిచితమే కానీ అదే . పంజాగుట్ట కూడలి సమీపంలో చంద్రాయన గుట్టకు సంబంధించిన లియా ఖత్ సంబంధించిన మర్డర్ కేసులో పోలీసులు, జిహెచ్ఎంసి లోని కొంతమంది ఉన్నతాధికారులు గతంలో సీజ్ చేసిన మెరీడియన్ హెూటల్ బిల్డింగ్ విషయంలో కమీషనర్ ని సైతం మేనేజ్ చేస్తానంటూ జిహెచ్ఎంసి సర్కిల్ 17 టౌన్ ప్లానింగ్ ఎసిపి బరితెగిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో నిజాయితీకి నిలువుటద్దం గా పేరు గాంచిన ఐఏఎస్ ఆఫీసర్ జిహెచ్ఎంసి కమిషనర్ అమ్రపాలి కాట పేరుకు చెదలు పట్టిస్తూ జిహెచ్ఎంసి సర్కిల్ 17 ఏసిపి సయుద్దిన్ ఓ అక్రమ నిర్మాణం విషయంలో అక్రమ నిర్మాణదారులతో కలిసి జిహెచ్ఎంసి కమిషనర్ కి హడావుడి ఎక్కువ పనితనం తక్కువ అంటూ మెరీడియన్ హెూటల్ అక్రమ నిర్మాణదారులతో కలిసి తాను తలుచుకుంటే ఎంతటి జటిలమైన సమస్యనైన ఇట్టే పరిష్కారం చేస్తా డోంట్ వరీ బీ హ్యాపీ, అంటూ బిల్డింగ్ యాజమాన్యం కు హామీ ఇవ్వటమె కాదు. సీజైన బిల్డింగ్ లో నిర్మాణ పనులకు అనధికారికంగా గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశారు. దీంతో అక్రమ నిర్మాణదారులు అక్రమ నిర్మాణానికి సంబంధించిన పనులలో వేగం పెంచారు.కమీషనర్ అమ్రపాలి సిన్సియారిటీని ఈ అధికారి ఏకంగా అంగట్లో ఆట బొమ్మల పెట్టి సొమ్ము చేసుకుంటున్నారు. ఇతను చేస్తున్న ఆగడాలన్నీ కూడా తోటి ఉద్యోగులకు తెలిసిన ఏకంగా జిహెచ్ఎంసి కమిషనర్ పేరును ఎంఐఎం పార్టీకి సంబంధించిన రాజకీయ నాయకుల పేర్లను వాడుతుండడంతో మనకెందుకులే ఈ పంచాయతీ అనుకుంటూ లోలోన గునుక్కుంటూ ఇలాంటి అవినీతి అధికారి ఏరోజైనా ఏసీబీకి బలి కాక తప్పదు అనుకుంటూ తమలో తాము నవ్వుకుంటున్నారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై కమిషనర్ కు సమాచారం అందించే సరైన అధికారి ఖైరతాబాద్ జోన్లో లేకపోవడం బాధాకరం సంవత్సర కాలం ముందు పంజాగుట్ట చౌరస్తాలో మెరీడియన్ హెూటల్ యాజమాన్యం జిహెచ్ఎంసి నుండి ఎటువంటి పర్మిషన్ లేకుండా రోడ్ ఎఫెక్టెడ్ ఏరియాలో అక్రమ నిర్మాణాన్ని చేపడుతున్న సమయంలో జిహెచ్ఎంసి నిబంధనలు తుంగలో తొక్కుతూ ఓవైపు అక్రమ నిర్మాణ పనులు మరో వైపు హెూటల్ నడుపుతూ ఉన్న సమయంలో చంద్రాయన గుట్టకు సంబంధించిన లియాకత్ అనే వ్యక్తి తన స్నేహితులతో కలిసి మెరియన్ హెూటల్లో బిర్యాని తింటుండగా మెరీడియన్ హెూటల్ సిబ్బంది చిన్న విషయాన్ని పెద్దగా చేసి లియాకాత్ నీ హెూటల్ సిబ్బంది అందరూ కలిసి దారుణంగా కొట్టడంతో లియాఫత్ అక్కడికక్కడే మెరీడియన్ హెూటల్ లో చనిపోయాడు ఈ విషయం తెలుసుకున్న పోలీసులు జిహెచ్ఎంసి లోనే ఉన్నతాధికారులు మెరీడియన్ హెూటల్ ను సీజ్ చేసి కేసులు బుక్ చేసి దర్యాప్తు జరుగుతుండగా జిహెచ్ఎంసి సర్కిల్ 17 కు ఇంచార్జ్ ఏసిపి గా వచ్చిన సయుద్దిన్ సర్కిల్ 17 లో వివాదం లో ఉన్న అన్ని అక్రమ నిర్మాణాలపై ప్రత్యేకంగా దృష్టి సారించి అక్రమ









కమీషనర్ నే అక్రమ సంపాదన కోసం తన గేమ్ లో పావుగా వాడుకుంటున్నారు. జిహెచ్ఎంసి లో టౌన్ ప్లానింగ్ అధికారులే అక్రమ నిర్మాణాలకు గేట్లు బార్లా తెరుస్తుండటం సిగ్గుచేటు. జిహెచ్ఎంసి ఖైరతాబాద్ జోనల్ ఖైరతాబాద్ సర్కిల్ పరిధిలో డబ్బులు అధికారులకు సమర్పించుకుంటే ఎలాంటి అక్రమ నిర్మాణానికైనా అడ్డే వుండదు అనటానికి మెరిడియన్ హెూటల్ సాక్ష్యంగా నిలుస్తుంది. గత సంవత్సర కాలంగా హెూటల్ సీజింగ్ లోనే వున్నా అక్కడ ఎలాంటి నిర్మాణాలు చేయకూడదని ఆదేశాలున్నా దొంగచాటుగా అక్రమంగా నిర్మాణం కోన సాగిస్తున్నారు. ఇదంతా టౌన్ ప్లానింగ్ అధికారులకు తెలియదనుకుంటే మనం పప్పులో కాలేసినట్లే.





నిర్మాణాల వల్ల వచ్చే అక్రమ సంపాదన గురించి ఒక పర్ఫెక్ట్ ప్లానింగ్ తో ఈ అక్రమ నిర్మాణాన్ని తన అక్రమ వసూళ్లకు బంగారు బాతులా మార్చుకున్నాడు కమిషనర్ ఆమ్రపాలి అంటే జిహెచ్ఎంసి లోనే ఏ ఉన్నతాధికారైన భయపడతారు అలాంటి కమిషనర్ కి సంబంధించిన అక్రమ నిర్మాణం అని చెబితే మీడియా సైతం అటు వెళ్లకుండా ఉంటుంది చైన్ మెన్ సెక్షన్ ఆఫీసర్ డిప్యూటీ కమిషనర్ జోనల్ కమిషనర్ సీసీపీ లాంటి ఉన్నతాధికారుల సైతం ఈ అక్రమ నిర్మాణం జోలికి వెళ్లారు అని ఆలోచించి ఎన్నిసార్లు ప్రశ్నించిన మీడియాకు కమిషనర్ ఆదేశాలు అనధికారికంగా ఉన్నాయి అక్రమ నిర్మాణ విషయంలో నేనేం చేయలేను అంటూ కాలయాపన చేస్తూ వచ్చాడు ఈ మధ్యనే మీడియాలోని కొందరు విలేకరులు గట్టిగా ప్రశ్నించడంతో తూతూ మంత్రంగా మొన్ననే ఇది అక్రమ నిర్మాణం అంటూ ఓ నోటీసు జారీ చేశాడు గత మూడు నెలలుగా అక్రమ నిర్మాణం జరుగుతుంటే ఒక్క నోటీసుతో సరి పెట్టడం ఎంతవరకు సబబు ఇలా అక్రమ నిర్మాణదారుడికి పూర్తిగా అండదండలు అందిస్తూ అక్రమ నిర్మాణం పూర్తయ్యే దిశగా చర్యలు చేపడుతున్న సర్కిల్ 17 ఏసీపి సయుద్దీన్ పై ఇప్పటికైనా ఉన్నతాధికారులు శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు ఆందోళన చేస్తున్నారు. ఇదిలా ఉండగా టౌన్ ప్లానింగ్ అంటే ఇతగాడి దృష్టిలో మనీ ప్లానింగ్ అన్న మైండ్ సెట్ తో వ్యవహరిస్తూ ఏకంగా జిహెచ్ఎంసి మెరిడియన్ యాజమాన్యంతో లక్షల రూపాయాలు డీల్ కుదుర్చుకుని సైయుద్దీన్ బిల్డింగ్ యాజమాన్యానికి సహాయ సహకారాలు అందిస్తూ తన అవినీతిని తానే చాటుకుంటున్నాడు టౌన్ ప్లానింగ్ విభాగం లో గత మూడునెలలుగా పూర్తి స్థాయి ఎసిపి లేకపోవడంతో గోషామహల్ ఎసిపి గా ఉన్న సైదుద్దీన్ సర్కిల్ 17 కి ఇన్చార్జిగా వ్యవహరిస్తున్నారు. అయితే ఇంచార్జ్ ముసుగు సాకుతో బారీ అక్రమ నిర్మాణానికి తన అండదండలను అందిస్తున్నారు. ఈ విషయంపై వివరణ కోరుతున్న మీడియకు మాత్రం తాను ఇక్కడ ఇన్ చార్జి గా మాత్రమె వున్నాను. రెండు సర్కిల్ లు చూడటం తో పని వత్తిడి ఎక్కువగా వుంది అంటూ అసలు విషయంలో జవాబు దాటవేస్తూ తప్పించుకు తిరుగుతున్నారు. ఓ పక్క హైడ్రా ఎఫ్టీఎల్, బఫర్ జోన్, పార్క్ స్థలాలలో అక్రమాలపై కొరడా ఝూళిపిస్తుంటే ఇక్కడేమో అవినీతికి తెగ రుచి మరిగిన అధికారులు అక్రమ నిర్మాణాల ను పెంచి పోషించటమె కాదు తన అవినీతి గేమ్ ప్లాన్ లో జిహెచ్ఎంసి కమీషనర్ నే పావుగా వాడుకుంటూ కమీషనర్ పరువును బజారున పెట్టేశారు. ఇప్పటికైనా జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి చీఫ్ సిటీ ప్లానర్ కే. శ్రీనివాస్ జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి డిప్యూటీ కమిషనర్ రంజిత్ రెడ్డి స్పందించి ఈ అక్రమ నిర్మాణాన్ని నేలమట్టం చేస్తారని స్థానికులు ఆశిస్తున్నారు

## జలమండలి అధికారుల నిర్లక్ష్యం ప్రజలకు శాపం

**రోడ్లపై పొంగిపొర్లుతున్న డ్రైనేజీ నీరు పట్టించుకునేది ఎవరు.?**

**సమస్యలు తీర్చడంలో డీజీఎం, మేనేజర్లు పూర్తిగా విఫలం**

**ఉన్నత అధికారుల నిర్లక్ష్యంతోనే సికింద్రాబాద్ నియోజకవర్గం లో సమస్యల వెల్లువ**



**తార్నాక (ప్రశ్న న్యూస్)** సికింద్రాబాద్ నియోజకవర్గంలో జలమండలి అధికారుల బాధ్యతారాహిత్యం నిత్యం కనిపిస్తూనే ఉంది. మేనేజర్లు విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఎక్కడపడితే అక్కడ డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయి. సాధారణ నిర్వహణ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. గణేశ ఉత్సవాల సందర్భంగా కూడా ప్రజలు రోడ్లపై తిరుగుతారన్న కనీస అవగాహన లేకుండా మేనేజర్లు సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించి రోజులకొద్ది డ్రైనేజీ నీరు రోడ్లపై ప్రవహిస్తున్న మరమ్మత్తులు చేయాలన్న చిత్తశుద్ధి లేకపోవడం వల్ల బాధ్యతారాహిత్యాన్ని ఎత్తిచూపుతోందని మేనేజర్లు, డీజీఎం నిర్లక్ష్యంతో జలమండలి పరిస్థితి హస్తవ్యస్తంగా మారిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. లాలాపేట నుండి శాంతినగర్ వెళ్లే రహదారిపై డ్రైనేజీ లీకై తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని దానికి తోడు ఫుట్ పాత్ మరమ్మత్తులు జరగడంతో పాదాచారులు ఎలా నడవాలని ప్రశ్నిస్తున్నారు. ఈ విషయమై జలమండలి అధికారుల దృష్టికి తీసుకువెళ్తే వాళ్లపై పగ పట్టి పరోక్షంగా వాళ్లను పలు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఇటీవల తార్నాకలో ఇలాంటి సంఘటనలు వెలుగులోకి వస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చాలావరకు తాగునీరు వచ్చే పైపులకు మోటర్లు వేసి నీళ్లు తీస్తున్న మేనేజర్లు వాటిని పట్టించుకోకుండా కార్యాలయంలో కాలక్షేపం చేయడం ఆనవాయితీగా మారిందన్న ఆరోపణలు ఉన్నాయి. అధికారులకు ప్రజలకు సేవ చేయాలన్న చిత్తశుద్ధి కంటే నెల నెల జీతాలు తీసుకొని అవినీతి అక్రమాలకు పాల్పడుతూ హాయిగా రెస్ట్ తీసుకోవాలన్న తపన తప్ప చిత్తశుద్ధిగా విధులు నిర్వహించాలని లేదని అందుకోసమే మ్యాన్ హెూల్స్ మరమ్మత్తులలో అనేక అవకతవకలు అవినీతి అక్రమాలు జరుగుతున్నాయని వీటిపై విజిలెన్స్ అధికారులు దృష్టికి పెట్టకపోవడం పై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. జలమండలి మేనేజర్ల నుండి విజిలెన్స్ అధికారులకు ప్రతినెల మామూళ్లు పోతాయన్న విమర్శలు లేకపోలేదు. ఇప్పటికైన సికింద్రాబాద్ నియోజకవర్గంలో జలమండలి అధికారుల నిర్లక్ష్యం పై ఎండి, ఉన్నత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## రేవంత్‌ను కలిసిన పలువురు ప్రముఖులు

**– సిఎంకు పలువురు విరాళాల చెక్కుల అందచేత**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని టిల్మన్ గ్లోబల్ హోల్డింగ్స్ చైర్మన్ అండ్ సీఈఓ సంజీవ్ అహుజా కలిసారు. రాష్ట్రంలో డేటా సెంటర్లు,ఈవీ ,సెమికండక్టర్ విభాగాల్లో పెట్టుబడులకు ఆసక్తి వెలిబుచ్చారు. సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ డైరెక్టర్ జి.రామేశ్వర్ రావు కలిసారు. అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్‌ప్రెనార్స్ ఆఫ్ ఇండియా అలీప్ ముఖ్యమంత్రి సహాయ నిధికి 5 లక్షల రూపాయల విరాళం అందించింది. అలీప్ అధ్యక్షురాలు కన్నెగంటి రమాదేవి, ఉపాధ్యక్షురాలు అడుసుమిల్లి దుర్గా భవాని , సంయుక్త కార్యదర్శి పల్లవి జోషి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డిని కలిసి ఆ మేరకు చెక్కును అందించారు. వరద బాధితుల సహాయం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధికి 2.5 కోట్ల చెక్కు ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నారాయణ విద్యా సంస్థల డైరెక్టర్లు సింధూర శరణి,ఈడీ పునీత్ అందజేసారు. వరద బాధితుల సహాయం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ. 50 లక్షల చెక్కును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఛైర్మన్ వై.శోభ అందజేసారు. వరద బాధితుల సహాయం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ. కోటి రూపాయల చెక్కు ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి శ్రీరామ్ చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ వైఎస్ చక్రవర్తి అందజేసారు. వరద బాధితుల సహాయం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ. 25 లక్షల చెక్కును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మోల్డెక్ ఇండస్ట్రీస్ వైస్ ప్రెసిడెంట్ రాణా ప్రతాప్ అందజేసారు.ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.20 లక్షలు విరాళం టెక్నో పెయింట్స్ అందజేసింది...జూబ్లీహిల్స్ నివాసంలో సీఎం రేవంత్ రెడ్డిని కలిసి చెక్ అందజేసిన టెక్నో పెయింట్స్ డైరెక్టర్స్ ఆకునూరి శ్రీనివాస్ రెడ్డి, సీవీఎల్ఎన్ మూర్తి, అనిల్ కొండోత్ కలిశారు. ? రాహుల్‌కు ప్రధాని మోడీ క్షమాపణలు చెప్పాలి

## విమర్శలకు తోణం సమాధానం ఇవ్వాలి: సీతక్క

**మహబూబాబాద్ (ప్రశ్న న్యూస్):** రాహుల్‌కు వస్తున్న ప్రజాదరణను చూసి తట్టుకోలేక బిజెపి, బిఆర్ఎస్ అవాకులు చవాకులు పేలుతున్నారని మంత్రి సీతక్క మండిపడ్డారు. కాబోయే ప్రధాని అబ్యర్థిపై ఇష్టానుసారం వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు. జిల్లాలో మంత్రి సీతక్క పర్యటించారు. కొత్తగూడ, గంగారం మండలాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఏజన్సీ ప్రాంతం కావడంతో పోలీసులు భారీ భద్రతను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బీజేపీ.. బీఆర్ఎస్ పార్టీలు రెండూ ఒక్కటే అన్నారు. బీజేపీ రాహుల్ గాంధీని... బీఆర్ఎస్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని టార్గెట్ చేశామయన్నారు. గంగారం, కొత్తగూడ మండలంలో నిరుపేదలు అందరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని ప్రకటించారు. హర్యానాలో బీజేపీ ఎమ్మెల్యేలు రాహుల్ గాంధీనీ చంపుతామని బెదిరిస్తూ ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్నారని.. వెంటనే వారిపై కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు త్యాగం చేసిన ఇందిరాగాంధీ కుంటుంబం పై బీజేపీ కుట్ర చేస్తుందంటూ.. వెంటనే ప్రధాని మోదీ రాహుల్ గాంధీకి క్షమాపణలు చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీపై బీజేపీ కుట్రలును తిప్పికొడతామని.. రాజీవ్ గాంధీ విగ్రహావిష్కరణను బీఆర్ఎస్ అడ్డుకోవాలని చూసిందన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల భాష దారుణంగా ఉందని .. హుజూరాబాద్ ప్రజలను బ్లాక్ మెయిల్ చేసి గెలిచిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే రోడ్డు ఎక్కాడని విమర్శించారు. బీజేపీ.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల భాష.. వారి ప్రవర్తనను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని మంత్రి సీతక్క అన్నారు.

## పిల్లల భవిష్యత్ కోసం దీర్ఘకాలం పెట్టుబడి

**– అమల్లోకి ఎన్‌పీఎస్ వాత్సల్య పథకం**

**– ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రారంభం**

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్):** పిల్లల కోసం బడ్జెట్‌లో ప్రకటించిన ఎన్‌పీఎస్ వాత్సల్యను కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ బుధవారం ప్రారంభించారు. పిల్లల భవిష్యత్ కోసం దీర్ఘకాలం పెట్టుబడి పెట్టాలనుకునే వారు ఈ పెన్షన్ ఖాతాను వినియోగించుకోవచ్చు. ఎన్‌పీఎస్ వాత్సల్య ఖాతాను ఆన్‌లైన్‌లో లేదా బ్యాంక్ శాఖను లేదా పోస్టాఫీసులో ప్రారంభించొచ్చు. ఎన్‌పీఎస్ వాత్సల్య ఖాతాలో కనీసం రూ.1000 మదుపు చేయొచ్చు. ఎన్‌పీఎస్ విత్‌డ్రాలకు సంబంధించి మార్గదర్శకాలను రూపొందిస్తున్నారు. భవిష్యత్‌లో మంచి ప్రతిఫలం అందుకోవాలనుకునేవారు ఎన్‌పీఎస్ ఖాతాను ఎంచుకోవచ్చని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. గడిచిన పదేళ్లలో 1.86 కోట్ల మంది ఎంపిక చేసుకున్నారని, వారి మదుపు విలువ రూ.13 లక్షల కోట్లుగా ఉందని పేర్కొన్నారు. ఎన్‌పీఎస్‌లో పెట్టుబడులు ఈక్విటీలో 14 శాతం, కార్పొరేట్ డెట్‌లో 9.1 శాతం, ప్రభుత్వ సెక్యూరిటీల్లో 8.8 శాతం చొప్పున ప్రతిఫలం ఇచ్చినట్లు తెలిపారు. ప్రస్తుతం ఉన్న ఎన్‌పీఎస్ ఖాతాకు వాత్సల్య అదనం. చిన్నారుల పేరు మీద ఎవరైనా ఖాతా తెరిస్తే వారికి 18 ఏళ్లు వచ్చాక సాధారణ ఖాతాగా మారుతుంది. ఐసీఐసీఐ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్ వంటి బ్యాంకులు ఎన్‌పీఎస్ వాత్సల్య పథకాన్ని ప్రారంభించాయి. పథకం ప్రారంభం సందర్భంగా ఐసీఐసీఐ బ్యాంక్ కొందరు చిన్నారుల పేరు మీద వాత్సల్య ఖాతాలను ప్రారంభించింది. తల్లిదండ్రుల నుంచి వచ్చిన ఫీడ్‌బ్యాక్ ఆధారంగా వాత్సల్య స్కీమ్‌లో ఎప్పటికప్పుడు మార్పులు చేపడతామని ఆర్థిక శాఖ కార్యదర్శి నాగరాజు మద్దిరాల ఈ సందర్భంగా తెలిపారు.





Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588